ప్రజాశక్తి

గురువారం 30 జనవరి 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు

బయట భవనాలు.. ఊళ్లో బాధలు..

ఉండవల్లిలో మహాసభ, జాతా కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎం.రవి, ఇతర నాయకులు

- రాజధాని ఇంకా ఇబ్బందులు
- అంతర్గత అభివృద్ధిపై దృష్టి సారించని యంత్రాంగం
- ప్రజా సమస్యలపై నేడు సిపిఎం జాతా ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

రాజధాని గ్రామాల్లోని ప్రజల సమస్యలపై సిపిఎం దృష్టి సారించింది. 1, 2, 3 తేదీల్లో నెల్లూరులో జరిగే ఆ పార్టీ రాష్ట్ర మహాసభ సందర్భంగా 'రాజధాని నిర్మాణం-రాష్ట్ర అభివృద్ధి' నినాదంతో జాతాను గురు, శుక్రవారాల్లో నిర్వహించనున్నారు. ఈ జాతా తాడేపల్లిలో గురువారం నుంచి ప్రారంభమై శుక్రవారం నెల్లూరుకు చేరుతుంది.

రాజధానిగా అమరావతి ప్రాంతాన్ని ఎంపిక చేసి పదేళ్లవుతున్నా ఆయా గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఇంకా సమకూరలేదు. 29 గ్రామాల బయట భారీ నిర్మాణాలు చేపట్టినా గ్రామాల్లో అంతర్గతంగా ఉన్న అనేక సమస్యలపై ప్రభుత్వం, అధికార యంత్రాంగం దృష్టి సారించడం లేదు. కూతవేటు దూరంలో కృష్ణా నది ఉన్నా 29 గ్రామాల్లో

▸ 2లో

ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూలు విడుదల

కోడ్ అమలులోకి వచ్చింది : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి ఎన్నికల షెడ్యూలును ఎన్నికల కమిషన్ బుధవారం ప్రకటించింది. ఈ మేరకు బుధవారం నుంచి పలు అంశాల్లో ఎన్నికల షెడ్యూలు అమలు కానుంది. ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేస్తారు. అదే రోజు నుంచి నామినేషన్లను స్వీకరిస్తారు. 10వ తేదీన నామినేషన్ల స్వీకరణకు తుది గడువుగా జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఎస్.నాగలక్ష్మి తెలిపారు. 11వ తేదీన నామినేషన్ల పరిశీలన, 13న నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువుగా పేర్కొన్నారు. పోలింగ్ ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుంది. ఓట్ల లెక్కింపు మార్చి 3న గుంటూరులో నిర్వహిస్తారు. ఎన్నికల ప్రక్రియ మార్చి 8వ తేదీతో ముగుస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. బుధవారం నుంచి ఎన్నికల ప్రవర్తనా నియామవళి అమలులోకి వచ్చిందన్నారు. ఈ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, టిడిపి కూటమి అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మధ్య ప్రధాన పోటీ ఉండనుంది. ఎన్నికలలో పోటీ చేయడం లేదని వైసిపి నాయకులు ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

గంజాయి రహితంగా ఆంధ్రప్రదేశ్ : డిజిపి

పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయ సందర్శన, పలు ప్రారంభోత్సవాలు - 8 లో

నేడు 'రాజధాని నిర్మాణం - రాష్ట్ర అభివృద్ధి' జాతా

తాడేపల్లిలో ప్రారంభించనున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు

ప్రజాశక్తి- తాడేపల్లి రూరల్

విలేకర్లతో మాట్లాడుతున్న ఎం.రవి, బి.వెంకటేశ్వరరావు తదితరులు

నెల్లూరులో 1, 2, 3 తేదీల్లో జరిగే సిపిఎం రాష్ట్ర మహాసభ సందర్భంగా తాడేపల్లి నుండి నెల్లూరు వరకు జరిగే 'రాజధాని నిర్మాణం - రాష్ట్ర అభివృద్ధి' జాతాను జయప్రదం చేయాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.రవి, బి.వెంకటేశ్వరరావు కోరారు. తాడేపల్లిలోని మేక అమరారెడ్డి భవన్‌లో బుధవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ జాతా గురువారం ఉదయం 9.30 గంటలకు తాడేపల్లి పట్టణంలోని నెహ్రూ బొమ్మ సెంటర్ వద్ద సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం మంగళగిరి, తుళ్లూరు, తాడికొండ, పెదకాకాని మీదుగా గుంటూరుకు చేరుతుందన్నారు. శుక్రవారం నారాకోడూరు, తెనాలి, పొన్నూరు, బాపట్ల చీరాల, ఒంగోలు మీదుగా నెల్లూరులోని మహాసభ వద్దకు చేరుకుంటుందన్నారు. 3న నెల్లూరులో వేలాది మందితో బహిరంగ సభ జరుగుతుందని, సభలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్, ఎంఎ బేబీ, బివి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.రమాదేవి ప్రసంగిస్తారని చెప్పారు. రాజధాని నిర్మాణం పూర్తిస్థాయిలో చేపట్టాలని, భవిష్యత్తులో రాజధాని విషయంలో సందేహాలు రాకుండా చట్టం చేయాలని కోరారు. రాజధానికి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.50 వేల కోట్లను గ్రాంటుగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా రాజధాని ప్రాంతంలో జరిగే నిర్మాణాల్లో స్థానికులకు ప్రాధాన్యమివ్వాలని, ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. సిఆర్‌డిఎ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు, మున్సిపల్ కార్మికులతో సమానంగా జీత బత్యాలు ఇవ్వాలన్నారు. ఏళ్ల తరబడి ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న పేదలకు ఆ స్థలాలకే పట్టాలు ఇవ్వాలని, ఇల్లు లేని వారందరికీ ఇళ్ళను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజధాని ప్రాంతంలో పనిచేస్తున్న అంగన్వాడీ, ఆశ, యానిమేటర్లు, పారిశుధ్య కార్మికులు, అసెంబ్లీ సచివాలయంలో, హైకోర్టులో పనిచేస్తున్న హౌస్ కీపింగ్ కార్మికులకు రాజధాని

▸ 2లో

ఉపాధ్యాయులకు షోకాజులు నిలుపుదల

ప్రజాశక్తి-గుంటూరు

తెనాలి ఐతానగర్‌లోని నన్నపనేని సీతారామయ్య సరస్వతమ్మ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు జారీ చేసిన షోకాజులు నిలుపుదల చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి.రేణుక బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 27వ తేదీన పాఠశాలలో మంత్రి నాదెండ్ల మనోహర్ తనిఖీ చేసినప్పుడు ఏడుగురు ఉపాధ్యాయులు సెలవులో ఉండటంతో మంత్రి అసంతృప్తి వ్యక్తం చేసిన నేపథ్యంలో ఆయా ఉపాధ్యాయులకు షోకాజులు జారీ చేశామని, అయితే ఉపాధ్యాయ సంఘాల ప్రాతినిధ్యం మేరకు హెచ్ఎంకు, ఉపాధ్యాయులకు ఇచ్చిన షోకాజులు నిలిపేశామని పేర్కొన్నారు. వారు షోకాజులకు సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదని తెలిపారు.

టిడిపిలో చేరిన మరో కార్పొరేటర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులోని 57వ డివిజన్ కార్పొరేటర్ పఠాన్ రిహాన బుధవారం టిడిపిలో చేరారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే నశీర్ అహ్మద్ సమక్షంలో ఆమె టిడిపి కండువా కప్పుకున్నారు. గత వారం రోజుల్లో ఇప్పటి వరకు ఐదుగురు వైసిపి కార్పొరేటర్లు టిడిపిలో చేరారు.ఇప్పటికే కార్పొరేటర్లు ఏరువ సాంబిరెడ్డి, అంగుదుల సంతోష్, చల్లా రాజ్యలక్ష్మి, శ్యామల వెంకటరమణాదేవి తదితరులుటిడిపిలో చేరగా మరో నలుగురు త్వరలో తమ పార్టీలో చేరనున్నట్టు టిడిపి వర్గాలు తెలిపాయి.

ఇస్రో శాస్త్రవేత్తలకు చిల్డ్రన్స్ స్పేస్‌క్లబ్ అభినందనలు

ప్రజాశక్తి-గుంటూరు

శ్రీహరికోట నుండి జిఎస్ఎల్వి 15 రాకెట్ ప్రయోగం విజయవంతం చేసిన ఇస్రో శాస్త్రవేత్తలకు, అధికార, సిబ్బందికి చిల్డ్రన్స్ స్పేస్‌క్లబ్ వ్యవస్థాపకులు జి.శాంతమూర్తి ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. జిఎస్ఎల్వి ఎఫ్-15 ప్రయోగం దేశంలో నావిగేషన్ వ్యవస్థకు ఉపయోగపడుతుందన్నారు. ప్రధానంగా ఆర్మీ రంగానికి సైనిక, నావికా దళాల కార్యకలాపాలకు వ్యూహాత్మక అనువర్ధనాలు ఛేదించటంలోనూ సహకరిస్తుందన్నారు.

సిటీ బస్సులు నడిపేందుకు చర్యలు : పెమ్మసాని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు నగరంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా పబ్లిక్ ట్రాన్స్ పోర్టు వాహనాలు (సిటిబస్సులు) ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అధికారులకు సూచించారు.బుధవారం కలెక్టరేట్ అధికారులతో సమావేశం నిర్వహించారు. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ నగర విస్తరణకు అనుకూలంగా ప్రజారవాణాను పెంచే అవకాశాలను పరిశీలించాలన్నారు. సిటి బస్సు స్టాపుల ఏర్పాటు, స్టాపింగ్ సమయం రెగ్యూలైజేషన్ కు చర్యలు తీసుకోవాలన్నారు. పెరిగిన నగర పరిధికి అనుగుణంగా సర్వీసులు పెంచేందుకు రవాణాశాఖ, ఆర్టీసీ ప్రతిపాదనలు సిద్ధం చేసి రెండు వారాల్లో అనుమతుల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. నూతన రూట్లపై అనుమతుల కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలన్నారు. శంకర్ విలాస్ బ్రిడ్జ్ నిర్మాణం సమయంలో ట్రాఫిక్ మళ్ళించే రహదారుల మరమ్మతులు, అభివృద్ధి , విస్తరణ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న సిటిబస్సు రూట్స్ విస్తరణ అనుమతులు రెండువారాల్లో జిల్లా రవాణా కమిటీ సమావేశం నిర్వహించి పరిష్కరిస్తామని, నూతన రూట్ల అనుమతుల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపుతామన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, శాసనసభ్యులు మహ్మద్ నజీర్ అహ్మద్, గల్లా మాధవి, బూర్ల రామాంజనేయులతో కలసి నగరంలో పబ్లిక్ ట్రాన్స్ పోర్టు నిర్వహణ, శంకర్ విలాస్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణ సమయంలో ట్రాఫిక్ మళ్ళింపు మార్గాలపై మంత్రి పరిశీలించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి, జిల్లా ఉప రవాణా కమిషనర్ సీతారామిరెడి, ఆర్టీసీ ఆర్ ఎం కృష్ణకాంత్, ట్రాఫిక్ డీఎస్పీ రమేష్ తదితరులు పాల్గొన్నారు. తరువాత డొంకరోడ్డు మూడు వంతెనల వద్ద ఆర్ యూ బీ పనుల పరిశీలన చేశారు.

బయట భవనాలు.. ఊళ్లో బాధలు..

(మొదటి పేజీ తరువాయి)

దాదాపు 15 గ్రామాల్లో తాగునీటి సమస్య ఉంది. గ్రామాల్లో సైడు కాల్వలు, డ్రెయిన్లు సరిగా లేవు. భారీ వర్షం కురిస్తే ముంపు సమస్య వెంటాడుతోంది. అంతర్గత రహదారులను మెరుగుపడలేదు. 2014 నుంచి 2019 వరకు నామమాత్రం పనులు జరిగినా 2019 నుంచి 2024 వరకు గ్రామాల్లో చెప్పుకోదగ్గ అభివృద్ధి జరగలేదు. ఇప్పటికీ రాజధాని గ్రామాల్లో యువతకు ఉపాధి లేదు. భూములు త్యాగం చేసిన రైతులకు కౌలు మాత్రమే ఇస్తున్నారే తప్ప వారి పిల్లలకు ఇంత వరకు ఉద్యోగాలు రాలేదు. ఇప్పటికి స్థానికులు విద్యా, ఉద్యోగాలు, ఉపాధి కోసం నిత్యం గుంటూరు, విజయవాడ, మంగళగిరి తదితర ప్రాంతాలకు వెళ్తున్నారు. రాజధాని గ్రామాల్లో మహిళలు కొంతమంది నాల్గో తరగతి ఉద్యోగులుగానే ప్రైవేటు యూనివర్సిటీల్లో పనిచేస్తున్నారేగాని శాశ్వత ప్రాతిపదికన ప్రభుత్వ కొలువులు లేవు.

రాజధానిలో జరిగే నిర్మాణాలలో స్థానికులకు ప్రాధాన్యత లేదు. కాంట్రాక్టు సంస్థలన్నీ ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులను వినియోగిస్తున్నారు. ఒరిస్సా, బీహార్, తెలంగాణ, ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన వారిని వివిధ నిర్మాణాల్లో కాంట్రాక్టు సంస్థలు వినియోగిస్తున్నారు. ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసి, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని స్థానికులు రైతులు కోరుతున్నారు. సిఆర్‌డిఎ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు, మున్సిపల్ కార్మికులతో సమానంగా జీత బత్యాలు ఇవ్వడం లేదని పలుమార్లు ఆందోళనలు చేశారు. ఏళ్ల తరబడి ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న పేదలకు ఆ స్థలాలకే పట్టాలివ్వాలని, ఇల్లు లేని వారందరికీ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. రాజధానికి సంబంధించి ఇప్పటి వరకు శాశ్వతంగా చిరునామా, పిన్ కోడ్, ఎస్‌టిడి, ఐఎస్‌డి కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం ప్రకటించ లేదు. రాజధాని అమరావతి స్థానంలో మూడు రాజధానులు ఏర్పాటు ప్రతిపాదనతో వైసిపి 2019 డిసెంబరు నుంచి 2024 వరకు అభివృద్ధి లేకుండా నిర్వీర్యం చేసింది. ఇలా మరోసారి జరగకుండా కేంద్ర ప్రభుత్వం చట్టం తెచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం వత్తిడి తేవాలని భూ సమీకరణలో భూములిచ్చిన రైతులు కోరుతున్నారు. ఇదే అంశాన్ని సిపిఎం కూడా డిమాండ్ చేస్తోంది. ఈ అంశాలపై ఆ పార్టీ తాజాగా చేపట్టనున్న జాతా ద్వారా ప్రధానంగా ప్రచారం చేయనున్నారు.

నేడు 'రాజధాని నిర్మాణం - రాష్ట్ర అభివృద్ధి' జాతా

(మొదటి పేజీ తరువాయి)

సామాజిక పింఛనును పునరుద్ధరించాలన్నారు. రాజధాని ప్రాంతంలోని రైతులు, కూలీలు, కార్మికులు, చిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు, మండల కార్యదర్శి పి.కృష్ణ, నాయకులు డి.విజయ్ బాబు, ఎన్.దుర్గారావు పాల్గొన్నారు. ఇదిలాఉండగా మహాసభ, జాతా జయప్రదం కోసం ఉండవల్లిలోని సిపిఎం కార్యాలయంలో కరపత్రాలను ఎం.రవి, ఇ.రామారావు, ఎస్.ఇమ్మానియేల్ రాజు, సిహెచ్ సుందరరావు, ఆర్‌వి రాఘవయ్య, పి.గాంధీ, జి.శ్రీనివాసరావు ఆవిష్కరించారు.

శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానం

పెదరావూరు (గ్రా). తెనాలి (మం), గుంటూరుజిల్లా.

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానంనకు సంబంధించిన వివిధ అభివృద్ధి పనుల కొరకు టెండరు ప్రకటన చేయడమైనది. మిగిలిన వివరాల కొరకు https://tender.apeprocurement.gov.in లో చూడవచ్చు.

ఇట్లు
కార్యనిర్వహణాధికారి, శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానం,
పెదరావూరు(గ్రా), తెనాలి (మం), గుంటూరుజిల్లా.

ఎన్నికల ప్రకటన

విషయము: ది గుంటూరు పోస్టల్ & బి.యస్.యన్.యల్. ఎంప్లాయీస్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో-ఆపరేటివ్ త్రిఫ్టు & క్రెడిట్ సొసైటి లిమిటెడ్, గుంటూరు - 7
REGN No. AMC / GNT / DCO / 2014 / 3431

సూచిక: పాలకవర్గ సమావేశ తీర్మానం నెంబరు - 6/a ది. 02-01-2025, ప్రకారము సంఘము యొక్క పాలకవర్గమునకు ఎన్నికలు నిర్వహించుటకు నన్ను ఎన్నికల అధికారిగా నియమించినారు.

ఎన్నికల కార్యక్రమము ఈ క్రింది విధముగా వుంటుంది:

1. సంఘం పేరు, కార్యాలయ చిరునామా : ది గుంటూరు పోస్టల్ & బి.యస్.యన్.యల్. ఎంప్లాయీస్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో-ఆపరేటివ్ త్రిఫ్టు & క్రెడిట్‌సొసైటి లిమిటెడ్, గుంటూరు-7
D.No. 4-1-33/A, 4th Lane, Lakshmipuram, Opp: Kamalesh, Grand Apartment, Guntur-7, Ph: 0863-2221000

2. ఎన్నిక విధానము : రహస్య బ్యాలెట్

3. మొత్తము ఎన్నిక జరుగు స్థానములు : ఇద్దరు (2) పాలకవర్గ సభ్యుల ఎన్నిక కొరకు (ఐదు సంవత్సరముల కాలపరిమితికి)

4. కమిటి సభ్యుల ఎన్నిక కొరకు : ఏమియూ లేవు
నియోజకవర్గ విభజన మరియు రిజర్వేషన్‌లు అందరిలో నుండి అందరిచేత

5. ఎన్నిక జరుగు ప్రదేశము, సమయము, తేది : తేది :16-02-2025 (ఆదివారం) సమయం ఉదయం. 08-00 గం॥నుండి, మధ్యాహ్నం 2-00 గం॥ల వరకు సంఘ కార్యాలయము, గుంటూరు - 7 నందు

నామినేషన్లకు చెల్లించవలసిన రుసుము వివరములు :

షెడ్యూలు కులములు - రూ. 100/-, షెడ్యూలు తెగలు - రూ. 100/-, వెనుకబడిన తరగతులు - రూ. 200/- (సంబంధిత కుల ధృవీకరణ పత్రము సమర్పించిన వారికి మాత్రమే ఈ ఫీజులు వర్తించును), ఇతరులు - రూ 400/-

6. నామినేషన్ల స్వీకరణ తేది, సమయము, ప్రదేశము : తేది: 07-02-2025 సమయం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00గం॥వరకు, సంఘ కార్యాలయము నందు

7. నామినేషన్ల పరిశీలన తేది, సమయము, ప్రదేశము : తేది: 07-02-2025 మధ్యాహ్నం 2.00 గం॥ నుండి 3.00 గం॥ల వరకు సంఘ కార్యాలయము నందు.

8. సక్రమముగా యున్న నామినేషన్లు జాబితా విడుదల తేది, సమయము, ప్రదేశము : నామినేషన్ల పరిశీలన అనంతరము ది. 07-02-2025 సాయంత్రం 4.00 గం॥లకు సంఘ కార్యాలయము నందు.

9. నామినేషన్ల ఉపసంహరణ తేది, సమయము, ప్రదేశము : ది. 08-02-2025 ఉదయం 10-00 గం॥ల నుండి మధ్యాహ్నం 1.00 గం॥ వరకు, సంఘ కార్యాలయము నందు.

10. అంతిమంగా పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రచురించు తేది, సమయము, ప్రదేశము : ది. 08-02-2025 సాయంత్రం 3.00 గం॥లకు సంఘ కార్యాలయము నందు.

11. ఎన్నిక కాబడవలసిన సీట్ల సంఖ్యను అంతిమముగా పోటీలో ఉన్న అభ్యర్థుల సంఖ్య మించనియెడల వారు ఏకగ్రీవంగా ఎన్నిక కాబడినట్టు ప్రకటన చేయు తేది, సమయము, ప్రదేశము : ది. 08-02-2025 సాయంత్రం 4.00 గం॥లకు సంఘ కార్యాలయము నందు.

12. అభ్యర్థులకు ఎన్నికల చిహ్నములను కేటాయించు తేది, సమయము, ప్రదేశము : ది. 08-02-2025 సాయంత్రము గం. 4.30 ని॥లకు సంఘ కార్యాలయము నందు.

13. ఓటింగ్ జరుగు తేది, సమయము, ప్రదేశము (పోటీ అనివార్యము అయినపుడు) : ది. 16-02-2025 ఆదివారం ఉదయము 8-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గంటల వరకు, సంఘ కార్యాలయము నందు.(పోలింగ్‌కు హాజరు అగు ఓటర్లు తమ ఓటుని వినియోగించుకొనుటకు తప్పనిసరిగా తగిన ఫోటో గుర్తింపు కార్డును (సంబంధితశాఖ అధికారిచే ధృవీకరించబడినవి) తమ వెంటతెచ్చుకొనవలెను.

14. ఓట్లు లెక్కింపు తేది, సమయము, ప్రదేశము : ది. 16-02-2025న పోలింగ్ పూర్తి అయిన వెంటనే సంఘ కార్యాలయము.

15. ఎన్నికల ఫలితములు ప్రకటించు తేది, సమయము, ప్రదేశము : ది. 16-02-2025న ఓట్ల లెక్కింపు పూర్తి అయిన వెంటనే, సంఘ కార్యాలయము, గుంటూరు.

16. ది. 16-02-2025 ఆదివారం సా॥ 6 గం.లనుండి సంఘ కార్యాలయము నందు గెలిచిన అభ్యర్థులచే పరోక్ష ఎన్నిక పద్ధతి ద్వారా ఛైర్మన్, వైస్-ఛైర్మన్, సెక్రటరీ, ట్రెజరర్‌ల ఎన్నిక జరుగును.
భర్తీ కాని స్థానములకు మరియు ఖాళీ అగు స్థానములకు కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక జరుగును.

గమనిక: సంఘ నోటీసు బోర్డులో ఉంచబడిన ఓటింగ్‌కు అర్హత గల ఓటర్ల జాబితాను సభ్యులు పరిశీలించుకొనవచ్చును.

గుంటూరు
తేది: **29-01-2025**

చాగంటి రఘురామిరెడ్డి
ఎన్నికల అధికారి

GENERAL NOTICE

IN THE COURT OF THE XIII ADDL. DIST.JUDGE:: NARASARAOPET
I.A. No.12/2025 in G.W.O.P. No.46/2024

Between:
Shaik Nurjahan,W/o.Shaik China Baji, R/o.D.No.3-72, Adusumalli(V),Parchuru (Md), Guntur Dt. Presently Bapatla Dt. ...Petitioner
And
Nil ....Respondent

పై నెంబరు జి.డబ్ల్యూ.ఓ.పి.లోని పిటీషనరు మైనరు షేక్ సల్మాన్ యొక్క విద్యాబుద్ధులు, బాగోగులు, పోషణ వగైరాల కొరకు మైనరు తాలూకు వాటాను అమ్ముటకు పర్మిషన్ కొరుతూ దాఖలుచేసిన పిటీషనులో ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు వగైరాలు ఉన్నచో తెలుపుకొన వలసినదిగా కోరుచూ శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తం **ది.06-02-2025**కి వాయిదా వేసినారు. కావున ఆక్షేపణలు ఉన్న వారు వాయిదా రోజు **ఉ.గం.10-30 ని.**లకు పైకోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.

Schedule:Guntur Dt., Narasaraopet R.D, Chilakaluripet Sub-Dt., Nadendla Village Panchayat, Nadendla(V), in D.No. 47-B, in an extent of Ac.0.70 cents of agricultural land is being bounded by:**East:** Land of Valaparla John Babu,**South:** Land belongs to Shaik Peda Baji,**West:** Donka,**North:**Land belongs to Shaik Akbar, Within the above boundaries an extent of Ac.0.70 cents of agricultural land.

వాయిదా తేది:06-02-2025

యమ్.పాపిరెడ్డి,
పిటీషనరు తరపు అడ్వకేట్, గుంటూరు, సెల్: 9296106521

మహారాజశ్రీ బాపట్ల సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
I.A. no. 535/2024 in O.S. No. 2/2005

Between
కాట్రగడ్డ కిషోర్ కుమార్ మరియు ఇతరులు ..... వాదులు
మరియు

R5) ఆలపాటి మాధురి, W/o Late వెంకట నాగ రాధాకృష్ణమూర్తి, aged 54 years, Hindu, House wife, 1వ లైన్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు.

R6) ఆలపాటి కీర్తన, D/o Late వెంకట నాగ రాధాకృష్ణమూర్తి, aged 35 years, Hindu, 1వ లైన్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు.

.... ప్రతివాదులు **(R5, R6)**

పై పిటీషన్‌లో ప్రతివాదులకు (R5, R6) నోటీసు నిమిత్తం పేపరు పబ్లికేసన్ ద్వారా కోర్టువారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పైన ఉదహరించిన ప్రతివాదులు 4-2-2025 తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరయి తమకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల వారి పరోక్షమున విచారించి తీర్మానించబడును.

వాయిదాతేది : 4-2-2025

ఎ.చలపతిరావు,
అడ్వకేట్, బాపట్ల.

IN THE COURT OF THE PRI' CIVIL JUDGE (SENIOR DIVISION) NARASARAOPET.
IA 331/2022 in IA 160/2019 in IA 378/2014 in OS 78/2007

Smt: Dasari Rajyalakshmi (Died) and others ....Petitioners/plaintiff/ and proposed parties.
And
Nathani Bhargavanand and others.. ...respondents/Defendants /proposed properties.

To,
R1) Nathani Bhargavanand S/o Ravindranath, D.No: 12-17-23/13/1 Prakash Nagar, Narasaraopet, Palnadu Dt.
R4) Boyapati Veeraiah S/o Ramaiah R/o Ponugotivaripaelm, H/o chittapuram, Ipuru (m) Palnadu Dist.
R5) Daruvuri Babu S/o Sivaiah, R/o Fair Burnpet, Palndu Dt.

పై నెంబరు వారసుల పిటిషన్ 331/2022 నెంబరు న శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం మీకు ఎన్నిసార్లు పిటిషన్ మీద మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినసూ ఈ దావా వ్యవహారం మీకు తెలిసి కూడా మీరు నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. కనుక ఈ పేపర్ నోటీసు ద్వారా శ్రీ కోర్టు వారి ఎదుట ది. 20-02-2025 న ఉదయం 10:30 గం.ని లకు మీరు శ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం
వాయిదా ది.20-02- 2025

NALLA PATI LAKSHMI NARAYANA,
Advocate
For Petitioners & Proposed parties.

మహారాజశ్రీ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఒంగోలు.
OS No : 656/2023

రామకూరు శ్రీనివాసరావు ....వాది
వర్సెస్
రామకూరు వెంకటేశ్వర్లు మరియు వగైరాలు .... ప్రతివాదులు

To
D2) అవ్వారు శ్రీవల్లి,
W/o వెంకట సుబ్రహ్మణ్యం దీక్షితులు,
హిందూ, వయస్సు 40 సంవత్సరాలు.
నివాసం : పొట్టూరు వారి వీధి, పాత గుంటూరు.

పై నెంబర్ గల దావాలో వాది అయిన రామకూరు శ్రీనివాసరావు దావా దాఖలు చేసియున్నారు. పై కోర్టు వారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీరు పై కోర్టు వారి ఎదుట తేదీ 13-02-2025న ఉదయం 10.30గంటలకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై తమ అక్షేపణలుతెలుపుకొనగలరు. లేనియెడల పై కోర్టు వారు మీపరోక్షమున కేసు విచారించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
బండారు లక్ష్మీనారాయణ
అడ్వకేట్, ఒంగోలు

IN THE COUNT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) COURT, BAPATLA.
I.P. No.13/23

Between:
వణుకూరు సామ్రాజ్యం వగైరాలు ......Plaintiff
And
ఇక్కుర్తి కృష్ణ కిషోర్, వగైరాలు ....Defendant

I.P. NOTICE

పై నెంబరు I.P. లో Respondents పై పీటీషనర్స్ Creditor I.P దాఖలు చేయగా, శ్రీకోర్టు వారు I.P నోటీసు జారీచేయమని ఉత్తర్వ్యులు ఇచ్చి యున్నంతలో, Respondents కు పీటీషనర్స్ పలుమార్లు I.P నోటీసు బత్తా చెల్లించియున్నారు, సదరు I.P నోటీసు బత్తాను సదరు Respondents తీసుకొనక కావాలని కాలయాపన చేయుచున్నంతలో సదరు బత్తా Respondents ఎక్కడ ఉంటున్నారో తెలియదు అని రిటర్న్ అయినందున శ్రీ కోర్టు వారు పేపరు పబ్లికేషన్ ద్వారా సదరు I.P నోటీసును Respondentsకు జారీచేయమని ఉత్తర్వ్యులు మంజూరు చేసియున్నారు.

కావున పై నెంబరు I.P. లో 1వ Respondent అయిన Ikkurthi Krishna Kishore,S/o. Kodanda Ramaiah, R/o. Door No.4-13, Vellaluru Village, Ponnuru Mandal, Guntur District, అను వారు పై కోర్టు వారి ఎదుట ది.21-02-2025 న ఉదయం 10:30 ని,లకు ప్రత్యక్షముగా గానీ వకీలు ద్వారా గానీ హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షములో సదరు I.Pని శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు, అని ఇందుమూలముగా తెలియ చేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్యులతో //
వాయిదా తేదీ : 21-02-2025

ఇట్లు,
Bhima Leela Krishna,
Advocate,
Bapatla-522101.
Cell No : 9440084690.

నేటి సమస్యలకు గాంధీయిజమే పరిష్కారం

జనచైతన్య వేదిక చర్చాగోష్టిలో మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్

ప్రజాశక్తి - గుంటూరు

నేడు భారతదేశం ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి గాంధీయిజమే శరణ్యమని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ పేర్కొన్నారు. గుంటూరులో జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం గాంధీజీ ఆశించిన సమాజం – నేటి పరిస్థితులు అనే అంశంపై చర్చాగోష్టి ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షత వహించగా డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రధాన వక్తగా విచ్చేసి మాట్లాడారు. గాంధీజీ అవసరం గతం కన్నా నేడు ఎక్కువగా ఉందని, హింస, కుల, మత, ప్రాంతీయ తత్వాలు, అవినీతి, వినియోగతత్వం లాంటి సమస్యల పరి ష్కారానికి గాంధీయిజం పరిష్కారాలు చూపిస్తుందని అన్నారు. హింస ప్రతి హింసకు దారి తీస్తుందని నమ్మి అహింసా సిద్ధాంతాన్ని ప్రపంచానికి అందించిన మహనీ యుడు మహాత్మా గాంధీజీ అని కొనియాడారు. కులాంతర వివాహాలను ప్రోత్సహిస్తూ, మత సహనాన్ని ఉద్భోదిస్తూ హిందూ ముస్లిం ఐక్యత కోసం ప్రాణాలర్పించిన గాంధీజీని భారత ప్రజలు ఎన్నడూ మరిచిపోరాదన్నారు. నేడు మతో న్మాదులు గాంధీజీ, నెహ్రూపై దుష్ప్రచారం చేస్తూ దేశభక్తులు గా చలామణి అవుతున్నారన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు

సదస్సులో మాట్లాడుతున్న డొక్కా మాణిక్య వరప్రసాద్

వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ గాంధీజీ దక్షిణా ఫ్రికాలోనే సత్యాగ్రహం ఆయుధాన్ని ఉపయోగించారని, రైతు సమ స్యలు, అంటరానితనంపై ఉద్యమిస్తూ, స్వదేశీ వస్తువులను ప్రోత్సహిస్తూ, విదేశీ వస్తువులను బహిష్కరిస్తూ, స్వరాజ్ సాధన లక్ష్యంతో స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్లాది భారతీ యులను భాగస్వామ్యం చేశారన్నారు. ట్రస్టీషిప్‌ను ప్రోత్స హించారని, ఆర్థిక సామాజిక అసమానతలను రూపు మాప డానికి కృషి చేశారని తెలిపారు. సెంటర్ ఫర్ గాంధీయన్ స్టడీస్ వ్యవస్థాపకులు ప్రొ. డి.ఎ.ఆర్. సుబ్రమణ్యం ప్రసం గిస్తూ నాడు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనని వారు నేడు మహాత్మా గాంధీజీని హత మార్చిన నాథూ రామ్ గాడ్సేను దేశభక్తునిగా వర్ణించడ బాధాకరని తెలిపారు. గాంధీజీ, నెహ్రూ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లడంలో వారిపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఎదుర్కోవడంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యం చెందిందన్నారు. గాంధీజీ ప్రభా వాలకు భిన్నంగా ధర్మం కోసమని చెబుతూ హింసామార్గాన్ని చేపట్టడం, ప్రజలను కుల, మత, ప్రాంతాల వారీగా విభజించడం మం చిది కాదని చెప్పారు. ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం అంబేద్కర్ పీఠం రిటైర్డ్ ప్రొఫెసర్ ఎన్. శామ్యూల్ ప్రసంగిస్తూ గాంధీజీలో నైపుణ్యం, సేవాగుణం, త్యాగ గుణములు మిళితమై ఉన్నాయని, భారతీయులం దరినీ ఏకతాటిపై నడిపిన గాంధీజీ జన్మదినమైన అక్టోబర్ 2ను అంతర్జాతీయ అహింస దినోత్సవంగా ప్రకటించారని గుర్తు చేశారు. నేడు దేశంలో భౌతికంగా అంటరానితనం తగ్గిన ప్పటికీ, మానసిక అంటరానితనం పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. చర్చా గోష్టిలో నేస్తం సహ వ్యవ స్థాపకులు టి. ధనుంజయ రెడ్డి, కోవిడ్ ఫైటర్స్ ముజీబ్ భాషా, మానవత సభ్యులు అలా అనంతరామయ్య ప్రసంగించారు.

కంప్యూటర్ సైన్స్ విభాగంలో జాతీయ సదస్సు

బ్రోచర్‌ను విడుదల చేస్తున్న వీసీ గంగాధర్ రావు, సిబ్బంది

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని కంప్యూ టర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు విభాగాధిపతి, సదస్సు డైరె క్టర్, ఇన్చార్జి వీసీ ఆచార్య కే. గంగాధరరావు తెలిపారు. 'జన రేటివ్ ఏఐ ఆపర్చునిటీస్ అండ్ థ్రెట్స్' అనే అంశంపై యూజీసీ సహకారంతో ఫిబ్రవరి 14, 15 తేదీల్లో సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం సదస్సు బ్రోచర్‌ను ఆవి ష్కరించారు. డాక్టర్ బి. బసవేశ్వరరావు, డాక్టర్ కె .లావణ్య, డాక్టర్ జి. నీలిమ, డాక్టర్ యు.సూర్యకామేశ్వరి, డాక్టర్ ఆర్. వసంత, ఏ. పుష్పలత పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ జాతీయ జట్టుకు డబుల్ హార్స్ ఫౌండేషన్ క్రీడాకారులు ఎంపిక

ప్రజాశక్తి తెనాలి

నేషనల్ హ్యాండ్ బాల్ జట్టుకు రాష్ట్రం తరపున డబుల్ హార్స్ ఫౌండేషన్ క్రీడాకారులు ఎంపికైనట్లు కోచ్ నాగరాజు బుధవారం తెలిపారు. ఈనెల 28వ తేది నుంచి ఫిబ్రవరి 14 వరకు ఉత్తరాఖండ్ రాష్ట్రంలో 38వ నేషనల్ గేమ్స్ జరుగనున్నాయి. దాదాపు గా 32 క్రీడాంశాలలో పోటీలు జరుగుతుండగా ఉండగా అందులో హ్యాండ్ బాల్ విభాగంలో రాష్ట్ర హ్యాండ్ బాల్ జట్టులో జనార్దన్ రెడ్డి, కళ్యాణ్ ఎంపికయ్యారు. వీరు డబుల్ హార్స్ ఫౌండేషన్ తరపున శిక్షణ పొందుతున్నారు. నేషనల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను జిల్లా హ్యాండ్ బాల్ సెక్రెటరీ వెంకటేశ్వరరావు, పలువురు క్రీడాకారులు అభినందించారు.

పోటీలకు ఎంపికైన జనార్దన రెడ్డి, కళ్యాణ్

ఆర్టీసీ బస్సు బోల్తా - తృటిలో తప్పిన ప్రమాదం

క్రేన్ల సాయంతో బస్సును బయటకు తీస్తున్న అధికారులు

ప్రజాశక్తి - పెదనందిపాడు

మండల కేంద్రంలోని నల్లమడ వంతెన సమీపంలోని లో లెవెల్ చప్టా వద్ద బుధవారం తెల్లవారుజామున పర్చూరు వైపు నుండి గుంటూరు వెళ్లే ఆర్టీసీ బస్సు బోల్తా పడింది. అధిక మంచు కారణంగా ఈ ప్రమాదం జరిగిందని ప్రయాణికులు తెలిపారు. ప్రమాదం జరిగినప్పుడు బస్సులో ఏడు గురు ప్రయాణికులు ఉన్నారు. అందరూ సురక్షి తం గా ఉండడంతో ఊపిరి పీల్చుకున్నారు. భారీ క్రేన్ల సహాయంతో బస్సును బయటకు తీశారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువతి మృతి

ప్రజాశక్తి - తెనాలి

సంగం జాగర్లమూడి– అంగలకుదురు గ్రామాల మధ్య ఈనెల 27వ తేదీ రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇద్దరు యువతుల్లో తీవ్రంగా గాయపడిన విషయం విదితమే. వీరిని వడ్లమూడి సమీపంలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం అక్కడ నుండి తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మాలతి (22)పరిస్థితి విషమంగా ఉండడంతో గుంటూరు సమగ్ర వైద్యశాలకు పంపారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మాలతి మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు స్థానిక నాజరుపేటకు చెందిన రమ్య, మల్లెపాడుకు చెందిన చిలుమూరి మాలతి గుంటూరులో ప్రయివేటు ఉద్యోగం చేస్తున్నారు. వీరిద్దరు రోజూ ద్విచక్ర వాహనం పై విధులకు వెళ్లి వస్తుంటారు. అదే క్రమంలో ఈ నెల 27వ తేదీ రాత్రి విధులు ముగించుకుని గుంటూరు నుంచి తిరిగి వస్తుండగా పల్సర్ బైక్‌పై ఎదురుగా వచ్చిన చేబ్రోలు మండలం శలపాడుకు చెందిన వ్యక్తి వీరి వాహనాన్ని వేగంగా ఢీకొట్టాడు. ఘటనలో ఇద్దరు యువతులు తీవ్ర గాయపడ్డారు. మాలతి మృతదేహానికి పోస్ట్‌మార్టమ్ అనంతరం బంధువులకు అప్పగించారు. బుధవారం మల్లెపాడులో అంత్యక్రియలు నిర్వహించారు. చేతికి అంది వచ్చిన కుమార్తె మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తీవ్రంగా విలపించారు.

రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - తుళ్లూరు

మండలంలోని వెంకటపాలెం గ్రామంలో పోలీసులు మంగళవారం రాత్రి రేషన్ బియ్యం బస్తాలనుస్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటపాలెం గ్రామంలోని శివారులో ఓ షెడ్డులో రేషన్ బియ్యం నిల్వ ఉంచారన్న సమాచారంతో దాడి చేశారు. సుమారు తొమ్మిది క్వింటాల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించినట్లు చెప్పారు. బియ్యంను ఎవరు నిల్వ ఉంచారనేది విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కోటప్పకొండ స్థల పురాణం టీజర్ విడుదల

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలికి చెందిన యువ దర్శకులు నరేష్ దోనె, మణివరన్ మహాశివరాత్రి సందర్భంగా చిత్రీకరించిన కోటప్ప కొండ స్థలపురాణం యదార్థ గాధ చిత్రం టీజరును నరసరావు పేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు బుధ వారం నరసరావుపేటలో విడుదల చేశారు. కోటప్పకొండ స్థలం పురాణ కథను ఎమ్మెల్యే సారధ్యంలో ఒటిటి చిత్రంగా రూపొం దించినట్లుగా దర్శకులు దర్శకులు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగు మీడియం స్కూల్స్‌లో ఉర్దూ విద్యార్థులను కలపొద్దు : ఎపిటిఎఫ్

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వం జీఓ 117 రద్దు చేస్తూ దాని స్థానంలో ప్రతిపాదించిన నాలుగు అంచెల పాఠశాల విద్యా వ్యవస్థలోని తెలుగు మీడియం మోడల్ ప్రైమరీ స్కూల్లో వ్యవస్థాపక ఉర్దూ మీడియం స్కూల్ విద్యార్థులను కలపొద్దని ఎపిటిఎఫ్ నాయ కులు కోరారు. బుధవారం పాఠశాల విద్య ఆర్‌జెడి బి.లింగేశ్వర రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి.రేణుకను కలిసి ప్రాతినిధ్యం చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు కె.బసవ లింగారావు మాట్లాడుతూ కొందరు ఎంఈఓలు అత్యుత్సా హంగా ఉర్దూ మీడియం విద్యార్థులను సమీప ప్రతిపాదిత తెలుగు మీడియం మోడల్ ప్రైమరీ స్కూల్లో కలపాలని ఉపాధ్యాయులపై వత్తిడి తెస్తున్నారన్నారు. డిఇఒను కలిసిన వారిలో ఎపిటిఎఫ్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాలీద్, జిల్లా ఉపాధ్యక్షులు పి.నాగ శివన్నారాయణ, జిల్లా కార్యదర్శుల ఎన్.ఎస్.ఎన్ మూర్తి ఉన్నారు.

ఉత్తమ ఫ్రీడం ఫైట్ చిత్రంగా 'వీరస్థలి తెనాలి' ఎంపిక

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఐదేళ్ల శ్రమ, తెనాలిలో జరిగిన స్వాతంత్ర ఉద్యమాలపై పరిశోధనలు ప్రతిఫలమే వీరస్థలి తెనాలి సాధించిన విజయమని రత్నాకర్ అన్నారు. హైదరాబాదుకు చెందిన సుమిత్ మీడియా అండ్ మోర్ట్ ఫౌండేషన్ సంస్థ ఉత్తమ ఫ్రీడమ్ ఫైట్ డాక్యుమెంటరీ చిత్రంగా వీరస్థలి తెనాలిని ఎంపికచేసినట్లు రత్నాకర్ తెలిపారు. బుధవారం స్థానిక సత్యన్నారాయణ టాకీస్ రోడ్డు టాలెంట్ ఎక్స్ ప్రెస్ న్యూస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో వివరాలు వెల్లడించారు. తెనాలి సమీపంలోని కంచర్లపాలెం గ్రామానికి చెందిన స్వతంత్ర సమరయోధులు చుక్కపల్లి రామయ్య జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన వీరస్థలి తెనాలి చిత్రానికి ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ తరపున అవార్డు దక్కడంపై చిత్ర యూనిట్ సభ్యులు ఆనం దం వ్యక్తం చేశారు. బ్రిటీష్ పాలకులను అంతమొందిం చాలన్న చుక్కపల్లి రామయ్య చేసిన ప్రయత్నం విఫలం కావ డంతో అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం రామయ్యపై మరణదండన విధిస్తారు. విషయం తెలుసుకున్న ప్రముఖ న్యాయవాది టంగుటూరి ప్రకాశం పంతులు తెనాలి చేరుకుని రామయ్యపై విధించిన ఉరిశిక్ష కేసును వాదించి జీవిత ఖైదుగా మలుస్తారు. ఈ నేపధ్యంలో జరిగిన చుక్కపల్లి రామయ్య యదార్ధ జీవిత చరిత్రను ఐదేళ్ళ రీసెర్చ్ చేసి దశ్య కావ్యంగా మలిచినట్లు రత్నాకర్ వివరించారు. సహజత్వం, 1920 నాటి గ్రామీణ వాతావరణం, నాటి ప్రజా ఉద్యమాలను, సంస్కృతి, సంప్రదాయాలు, గ్రామీణ క్రీడలను అద్భుతంగా చిత్రీకరించిన ఫలితంగా ఉత్తమ ఫ్రీడం ఫైట్ డాక్యుమెంటరీ చిత్రంగా వీరస్థలి తెనాలి ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 9న హైదరాబాదు పొట్టిశ్రీరాములు విశ్వ విద్యాలయంలో నిర్వహించే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో సినిమాను ప్రదర్శించి అవార్డు ప్రదానం

చిత్ర యూనిట్ సభ్యులతో దర్శకులు రత్నాకర్

చేయనున్నట్లు చిత్ర మాటలు రచయిత అయినాల మల్లేశ్వరరావు తెలిపారు. చిత్ర యూనిట్ సభ్యులతో కలసి అవార్డు అందుకోబోతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పట్టణ రంగస్థల కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి గరికపాటి సుబ్బారావు, బడుగు మోహనరావు, దర్శి జీవన్ శ్రీ, తులసి, సంజీవరావు, స్వామి, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు ఎస్.ఎస్. జహీర్, పట్నాల సాయి, అంబటి శ్యామ్ సాగర్, మునిపల్లి శ్రీకాంత్, సినీ కొరియోగ్రాఫర్ అమ్మ సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో జూదరులు

ప్రజాశక్తి - కొల్లిపర

కొల్లిపర మండలం పాతబొమ్మువానిపాలెం గ్రా మం పొలాల్లో పేకాట ఆడుతున్న 4 గురిని అదుపులోకి తీసు కున్నట్లు ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు. వీరి నుంచి 6,810 నగ దు, 4 బైకులు స్వాధీనం చేసు కున్నామని చెప్పారు. బైకులు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పేకాట, కోడిపం దా లు, గంజాయికి పాల్పడినట్లయితే శిక్షలు తప్పవని హెచ్చరించారు.

తాత్కాలిక మరమ్మతులు చేసైనా నీరివ్వండి

ప్రజాశక్తి - క్రోసూరు

క్రోసూరు, వేల్పూరు, గ్రంధసిరి గ్రామాల రైతుల సాగునీటి సమస్యను పరిష్కారించాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రవిబాబు డిమాండ్ చేశారు. సాగునీటినందించాలని కోసూరు-అచ్చంపేట ఆర్-బి రోడ్డుపై రైతులు మంగళవారం రాస్తారోకో చేసిన సందర్భంలో ఎన్ఎస్పీ జెఇ బండి శ్రీనివాసరావును, ఐడిసి ఇఇతో మాట్లాడారు. ఐడిసి ఇఇ స్పందిస్తూ గ్రంథసిరి, వేల్పూరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లో మరమ్మతులు చేయాల్సి ఉందని, వాటికి సంబంధించిన అంచనాన్ని ప్రభుత్వానికి పంపించామని, అనంతరం నీరు విడుదల చేస్తామని చెప్పారు. జి.రవిబాబు మాట్లాడుతూ కృష్ణా నది మీదున్న గ్రంథసిరి, వేల్పూరు, అనంతవరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు పరిధిలో సుమారు 10 వేల ఎకరాల ఆయకట్టు ఉందని, ఈ మూడు స్కీములు ఆగిపోవడం వలన ఆ ప్రాంతంలో మిర్చి, మొక్కజొన్న ఇతర రబీ పంటలకు సాగునీరు కొరవడిందని చెప్పారు. అవకాశం ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములను తాత్కాలికంగా మరమ్మతులు చేసి నీరందించాలన్నారు. ఎన్ఎస్పి జెఇ బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ కృష్ణా నది మీద ఉన్న అనంతరం వేల్పూరు గ్రంథసిరి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల ఆయకట్టు పొలాలకు రావలసిన సాగునీరు సరఫరా ఆగిపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం అచ్చంపేట మండలం కార్యదర్శి ఆర్.వెంకటేశ్వర్లు రైతులు పరుచూరి శ్రీనివాసరావు, కిలారి మందారావ్, పరుచూరి చిన్న వెంకయ్య పాల్గొన్నారు.

అధికారులతో చర్చిస్తున్న నాయకులు

డిజిపిని కలిసిన ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి - మాచర్ల

రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు బుధవారం నర్సరావుపేటలోని పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా మాచర్ల, గురజాల, పెదకూరపాడు ఎమ్మెల్యేలు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, యరపతినేని శ్రీనివాసరావు, భాష్యం ప్రవీణ్ ఆయన్ను కలిశారు. డిజిపిని ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి సత్కరించారు. పల్నాడు ప్రాంత నియోజకవర్గాల పరిస్థితుల గురించి డిజిపితోపాటు గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ఠ త్రిపారి, ఎస్పీ కె.శ్రీనివాసరావులతో చర్చించారు.

ఇస్రో ప్రయోగాన్ని వీక్షించిన త్యాళ్లూరు విద్యార్థులు

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని 75 త్యాళ్ళూరు జెడ్‌పి పాఠశాల విద్యార్థులు బి.భార్గవ్ సాయిరెడ్డి, కె.హేమంత్ సాయిరెడ్డి తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) రాకెట్ ప్రయోగ కేంద్రం నుండి బుధవారం ఇస్రో ప్రయోగించిన జిఎస్ఎల్వి ఎఫ్15 రాకెట్ ప్రయోగాన్ని ప్రత్యక్షంగా పాఠశాల హెచ్ఎం ఎ.శ్రీనివాసరెడ్డి, పాఠశాల పూర్వ విద్యార్థి ఎం.రాజశేఖర్‌రెడ్డి (జూనియర్ కలాం)తో కలిసి వీక్షించారు. ఈ అరుదైన అవకాశాన్ని పొందినందుకు విద్యార్థులు ఉద్వేగ భరితమైన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఇది తమ విజ్ఞానాన్ని పెంపొందించుకొనేందుకు దోహద పడుతుందని అన్నారు. విజయవంతమైన ఈ రాకెట్ ప్రయోగం ఇస్రోకు 100వ ప్రయోగం కావడం ఓ విశేషం. అనంతరం విద్యార్థులు పులికాట్ సరస్సును సందర్శించి అక్కడ విశేషాలను తెలుసుకున్నారు. విద్యార్థుల బృందాన్ని ఎస్ఎంసి కమిటీ చైర్మన్ జి.పున్నారావు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

రహదారిపైనే లోడింగ్, అన్‌లోడింగ్‌తో ఇబ్బందులు

ప్రజాశక్తి - నాదెండ్ల

మండలంలోని సాతులూరులోని పాలకేంద్రం సెంటర్ సమీపంలో రైసు మిల్లు వద్ద రోడ్డుపైనే లారీలు పార్క్ చేసి లోడింగ్, అన్లోడింగ్ చేస్తుండడంతో ఇతర వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ మార్గంలోనే పాఠశాల బస్సులు, ఇతర ద్విచక్ర వాహనాలు తిరుగుతూ ఉంటాయి. అయితే లారీలు గంటల తరబడి లోడింగ్, అన్లోడింగ్ కోసం నిలిచి ఉండడం వల్ల ఇతర వాహనదార్లు, వాటిల్లో ప్రయాణించేవారు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వైసిపి పాలనలో షట్టర్లకు గ్రీజు కూడా పూయలేదు

- పనులు చేయకుండానే బిల్లులు చేసుకోవడంపై విజిలెన్స్ దర్యాప్తు
- వారి నిర్వాకం వల్లే రైతులకు నీటి ఇక్కట్లు : ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

ప్రజాశక్తి - రెంటచింతల

బుగ్గ వాగు రిజర్వాయర్‌లోని షట్టర్లకు తుప్పు పట్టకుండా వైసిపి పాలనలో గీజు పెట్టడం గాని, నల్ల రంగు వేయడం గాని చేయలేదని, ఫలితంగా నేడు నీరు పారుదల లేక కళ్ల ముందు మిర్చి, వరి, మొక్కజొన్న పైర్లు ఎండిపోతున్న ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో రైతులున్నారని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి విమర్శించారు. మంచికల్లు రిజర్వాయర్లను గొట్టుముక్కల, ధైద మేజర్లను ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పులికూరి కాంతారావుతో కలిసి ఎమ్మెల్యే బుధవారం పరిశీలించారు. మేజర్లకు నీటిని విడుదల చేసే షట్టర్ స్క్రూ రాడ్ మధ్యనున్న వెల్డింగ్ విరిగిపోవడం వల్ల షట్టర్ 14 అడుగుల నీటిలో ఇరుక్కుపోయిందని చెప్పారు. రెండు క్రేన్లతో సహాయక చర్యలు చేపట్టినా బుధవారం రాత్రి వరకు ఫలితం రాలేదన్నారు. షట్టర్ నీటిలో ఉండి పోవడం వల్ల 250 క్యూసెక్కుల నీటిని పూర్తిస్థాయిలో మేజర్లకు విడుదల చేసే అవకాశం లేకుండా పోయిందని చెప్పారు. రిజర్వాయర్ నుంచి దిగువకు పూర్తిగా నీటిని నిలిపివేస్తే దిగువన లక్షలాది ఎకరాల్లో ఆయకట్టు సాగవుతున్న పైర్లు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుతం కుడికాల్వ ద్వారా 8620 క్యూసెక్కుల నీరు వస్తోందని, నిపుణులను రప్పించి ధైద మేజర్‌లో షట్టర్ ఇరుక్కుపోయిన సమస్యను పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఇదే విషయాన్ని ఇరిగేషన్ మంత్రి రామనాయుడు దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు చెప్పారు. వైసిపి పాలకులు సాగునీటి పనులు చేపట్టకుండా దొంగ బిల్లులు చేసుకున్నారని, త్వరలో విజిలెన్స్ అధికారులు దర్యాప్తు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇదిలా ఉండగా అసెంబ్లీకి వస్తే జగన్ అవినీతి బండారం బయటపెడతారనే భయంతో మొహం చాటేస్తున్నారని సత్రశాలలో జరిగిన విలేకర్ల సమావేశంలో విమర్శించారు. అసెంబ్లీకి ఎగనామం పెట్టే ఆయన ఎమ్మెల్యే పదవి వెంటనే రాజీనామా చేయాలన్నారు. సమావేశంలో మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ ప్రభు రాజు, నల్ల బిరుదు నరసింహారావు, సిద్దయ్య పాల్గొన్నారు.

అటవీ శాఖాధికారులు, సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

అడవులను కాపాడితేనే వినుకొండకు రక్ష

మొక్కలను బాగా పెంచితే ప్రోత్సాహకాలు

అటవీ శాఖాధికార్లు, సిబ్బందితో చీఫ్‌విప్ జీవీ సమీక్ష

ప్రజాశక్తి - వినుకొండ

అటవీ ప్రాంతాన్ని కాపాడుకుంటూ, పచ్చదనాన్ని పరిరక్షిస్తే వినుకొండకు రక్షణని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. వినుకొండ అటవీ రేంజ్ పరిధిలోని అధికారులు, సిబ్బందితో బుధవారం సమీక్షించిన ఆయన మాట్లాడుతూ ఎన్ని మొక్కలు నాటాలి, వాటి సంరక్షణ ఎలా అనే విషయంపై ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. బీడు భూములు, రెవెన్యూ, కొండ పోరంబోకుల్లోనూ అడవులు పెంచే విషయం పరిశీలించాలని సూచించారు. ఒకేసారి లక్ష మొక్కలు నాటే కార్యక్రమం పెట్టుకోవాలన్నారు. పచ్చదనం పెంచడంలో బాగాపనిచేస్తే ప్రోత్సాహకాలు ఇద్దామన్నారు. కొప్పుకొండ తండాకి రహదారి నిర్మాణం కోసం అనుమతి ఇప్పించాలని, టెంపుల్ ఎకో పార్క్ కింద మన్నెపల్లి స్వామి గుడిని అభివృద్ధి చేయాలని చెప్పారు. మూర్తిజాపురంలో రెవెన్యూ, అటవీశాఖలు సంయుక్త సర్వే చేయాలన్నారు. అటవీప్రాంతం పరిధిని 4వేల హెక్టార్ల నుంచి 1500 హెక్టార్లకు తగ్గించి పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని జంతువులు, పక్షుల కోసం నీటితొట్లెలు ఏర్పాటు చేయాలని, కుంటలు, చెరువుల మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ఎర్రగుంట తండా, నల్లగుంట తండా ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. ఇదిలా ఉండగా 2013 నుంచి అటవీశాఖలో నియామకాల్లేవని, 60 మంది అసిస్టెంట్ బీట్ అధికారుల పోస్టులు ఉంటే ముగ్గురే ఉన్నారని, బీట్ అధికారులు 30 ఏళ్ల సర్వీస్ చేసినా ప్రమోషన్లు లేవని, ఇళ్ల స్థలాలు కావాలని ఎమ్మెల్యేకు అటవీశాఖ అధికారులు వివరించారు.

నాలుగు పళ్ల విభాగంలో విజేతగా ఫిరంగిపురం ఎడ్ల జత

ప్రజాశక్తి -రెంటచింతల

కానుక మాత 175 తిరుణాల సందర్భంగా మండల కేంద్రమైన రెంటచింతలలోని సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఎడ్ల పందేలు రెండో రోజుకు చేరాయి. బుధవారం నాలుగు పళ్ల విభాగంలో బండలాగుడు పోటీలను నిర్వహించారు. గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం కండ్రికకు చెందిన కేలం బ్రహ్మానాయుడు, బాపట్ల జిల్లా జె.పంగులూరుకు చెందిన చిలుకూరు నాగేశ్వరరావు ఎడ్ల జతలు 3900 అడుగులు దూరం లాగి మొదటి స్థానాన్ని సాధించాయి. మొదటి బహుమతితో పాటు మరో ఐదు వేల నగదును ఈ ఎడ్ల జయమానులకు సమానంగా పంచారు. పల్నాడు జిల్లా ముతుకుపల్లి శావల్యాపురం మండలానికి చెందిన ముండి జీవ ప్రసాద్, బాపట్ల జిల్లా సంతమాగులూరుకు చెందిన వజ్రాల తేజశ్రీ రెడ్డి కంబైన్డ్ ఎడ్ల జత 3711 అడుగుల దూరం లాగి మూడో బహుమతిని, కేసానుపల్లికి చెందిన నెల్లూరు రామకోటయ్య ఎడ్ల జత 3705 అడుగుల దూరం లాగి నాలుగో బహుమతిని, కృష్ణాజిల్లా గన్నవరానికి చెందిన మూలంపాటి జయకృష్ణ చౌదరి, నంద్యాల జిల్లా ఉయ్యాలవాడకు చెందిన ఉప్పరి లక్ష్మీదేవి కంబైన్డ్ జత 3663 అడుగుల దూరం లాగి ఐదో బహుమతిని, గుంటూరు జిల్లా ప్రత్తిపాడుకు చెందిన చాగంటి శ్రీనివాస చౌదరి ఎడ్ల జత 3600 అడుగుల దూరం లాగి ఆరో బహుమతిని గెలుచుకున్నాయి. మొత్తం 15 జతల ఎడ్లు పోటీలో పాల్గొన్నాయి. వరుసగా తొమ్మిది బహుమతులు ఇవ్వగా మరో ఆరు జతలకు ప్రోత్సాహక బహుమతులుగా రూ.3 వేలు చొప్పున అందించారు. ఫ్లడ్ లైట్ల వెలుతురులో జరుగుతున్న పోటీలను వీక్షించడానికి జనం కోలాహలంగా వస్తున్నారు.

2న ఫుట్‌బాల్ జట్ల ఎంపిక

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పల్నాడు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా పురుషుల జట్టు ఎంపికను సత్తెనపల్లిలోని జెడ్‌పి పాఠశాల (సుగాలి)లో 2వ తేదీ అయిన ఆదివారం చేపడతామని అసోసియేషన్ అధ్యక్షులు కె.సుబ్రహ్మణ్యేశ్వరరావు బుధవారం తెలిపారు. ఎంపికకు హాజరయ్యే క్రీడాకా రులు ఆధార్ కార్డు, పుట్టిన రోజు ధ్రువపత్రం ఒరిజినల్ కాపీలతోపాటు 4పాస్‌ఫొటోలు తెచ్చుకోవాలని, వివరాలకు 9701052588 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

ఎసిసి కార్మికుల సమస్యలను ప్రభుత్వమే పరిష్కరించాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

సమావేశంలో మాట్లాడుతున్న జొన్నా శివశంకరరావు

ప్రజాశక్తి- తాడేపల్లి రూరల్

రాష్ట్ర ప్రభుత్వమే ఎసిసి కార్మికుల సమస్యను చొరవ తీసుకొని పరిష్కరించాలని ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకులు అన్నారు. బుధవారం తాడేపల్లి పట్టణ పరిధి లోని బ్రహ్మానందపురం ఎసిసి కార్మికుల ట్రేడ్ యూని యన్ కార్యాలయం వద్ద ఎసిసి కార్మిక పోరాట సాధన కన్వీనర్ కూరపాటి స్టీవెన్ అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం జరి గింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుం టూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు, సిఐ టియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, ఏఐటీయూసీ నాయకులు కంచర్ల కాశయ్య, ఐఎన్‌టియుసి నాయకులు డి.శామ్యూల్, ఏఐఎఫ్‌టియు నాయకులు కే.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నారా లోకేష్ ఎసిసి కార్మికుల సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం మంత్రి నారా లోకేష్ ఎసిసి కార్మికుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎసిసి కార్మిక పోరాట సాధన కన్వీనర్ కూరపాటి స్టీవెన్ మాట్లాడుతూ కోర్టు తీర్పు ప్రకారం ఎసిసి ఆస్తులను ఎవరు పాడుకున్నారో వాళ్లే ఎసిసి కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి విడనాడి, ఏసీసీ కార్మికులకు నష్టపరిహారం ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఫిబ్రవరి 16వ తేదీ ఆల్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర నాయకులతో సభను ఏర్పాటు చేసి, పోరాటం ఉధృతం చేస్తామని స్టీవెన్ హెచ్చరించారు. బుధవారానికి దీక్షలు 57వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలలో సుబ్బారావు, సాంబయ్య, యెహొషువ, సాల్మన్ రాజు, కష్ణ కూర్చున్నారు. దీక్షలకు సంఘీభావంగా కె ఆదినారాయణ, బి అంకయ్య, ఆశీర్వాదం నాగేశ్వరావు, సూర్యప్రకాష్, పిచ్చయ్య రమాదేవి, శారద, శారమ్మ వేముల లక్ష్మి, ఇమాంబి, గురవయ్య, దుర్గ భవాని, శివమ్మ నవనీతం శివమ్మ నవనీతం పాల్గొన్నారు.

మంత్రి మనోహర్ వార్డుల పర్యటన రద్దు

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలో ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి చేపట్టిన వార్డుల పర్యటన రద్దయింది. బుధవారం పట్టణంలో మూడు, నాలుగు వార్డులలో ఆయన పర్యటించాల్సి ఉంది. ఎన్నికల కమిషన్ ఇరు తెలుగు రాష్ట్రాలలో ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో, ఎన్నికల కోడ్ అమలుల్లోకి వచ్చిన కారణంగా మంత్రి పర్యటన రద్దయినట్లు కార్యాలయ వర్గాలు తెలిపాయి.

ఘనంగా ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ వార్షికోత్సవం

మాట్లాడుతున్న బ్యాంక్ జోనల్ మేనేజర్ ఆర్ఎస్ఆర్ మూర్తి

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ మంగళగిరి బ్రాంచ్8వ వార్షికోత్స వాన్ని బ్యాంక్ ఆవరణలో బ్యాంకు సిబ్బంది ఖాతాదారుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు జోనల్ మేనేజర్ ఎన్ఎస్ఆర్ మూర్తి, డైరెక్టర్ చిన్నం కోటేశ్వరరావు మాట్లాడుతూ బ్యాంక్ చిరువ్యాపారులకు వ్యాపారస్తులకు తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తుందని తెలిపారు. ముందుగా కేకును కమిటీ మెంబర్ నాగ కుమారి కట్ చేశారు. కార్యక్రమంలో మంగళగిరి బ్రాంచ్ మేనేజర్ రవిశంకర్, కమిటీ మెంబర్లు బత్తూరి మోహన రావు, ఆలా సాంబశివరావు, పిల్లలమర్రి నాగే శ్వరరావు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, బ్యాంకు సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి ప్రణాళికలు

ప్రజాశక్తి-గుంటూరు

పట్టణ పేదల జీవనోపాధి అవకాశాలను మెరుగుపరచడానికి, నైపుణ్య అభివద్ధి, స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడానికి సిటి లైవ్లీహుడ్ టాస్క్‌ఫోర్స్ కమిటి ప్రణాళికలు రూపొందిస్తుందని కమిటీ చైర్మన్, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో సిటి లైవ్లీహుడ్ టాస్క్ ఫోర్స్ కమిటి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ డి.శ్రీనివాసరావు మాట్లాడుతూ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా), దీన దయాళ్ జాతీయ పట్టణ జీవనోపాధి సంస్థ మార్గదర్శకాల మేరకు నగరాల్లో పేద ప్రజలందరికీ వారి సామర్థ్యం, నైపుణ్యం ఆధారంగా జీవనోపాధిని కల్పించి, ఆయా కుటుంబాల తలసరి ఆదాయం పెంచడానికి నగర కమిషనర్ చైర్మన్‌గా ఉన్న సిటి లైవ్లీహుడ్ టాస్క్ ఫోర్స్ కమిటి కృషి చేస్తుందన్నారు. సమావేశంలో ఉపా సెల్ పిఓ రామారావు, ఎన్ఐ ఎంఎస్ఎంఈ నుండి రాజేంద్ర ప్రసాద్, డిసిపి సూరజ్ కుమార్, ఏఎంహెచ్ఓ రాంబాబు, రవి పాల్గొన్నారు.

అభ్యంతరాలు తొలగించి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని....

సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

సచివాలయం వద్ద ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - మంగళగిరి

పట్టణంలోని 21, 22 వార్డుల్లో ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు వేసుకుని నివాసం ఉంటున్న పేదలకు ప్రభుత్వం అభ్యంతరాలు తొలగించి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని, రాజధాని లో ఇళ్లస్థలాలు ఇచ్చిన వారికి స్థలాలు చూపించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మంగళగిరి పట్టణంలోని 21,22 వార్డు సచివాలయాల వద్ద సిపిఎం శాఖల ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు పి.బాలకష్ణ మాట్లాడుతూ ఏన్నో ఏళ్లుగా పేదలు నివసిస్తున్న ప్రాంతాలలో ఇళ్లపట్టాలిస్తామని ఎన్నికలకు ముందు రాష్ట్ర మంత్రి నారాలోకేష్ హామీ ఇచ్చారన్నారు. 134 సర్వే నెంబర్లలోని సుందరయ్య నగర్, శ్రామికనగర్, భగత్‌సింగ్‌నగర్‌లలోని ప్రభుత్వ స్థలాల్లో 2,500 మంది పేదలు ఇల్లు వేసుకొని నివాసం ఉంటున్నారని తెలిపారు. వీరికి పట్టాలు ఇవ్వాలని హైకోర్టు కూడా తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. భూమి స్వభావరిత్యా చెరువు భూమి అయినప్పటికీ 1975లోనే చెరువు కింద సాగు రద్దయిందని తెలిపారు. అసైన్మెంట్ దారులకు నష్టపరిహారంగా అందులోనే కొంత భూమి కేటాయించారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సచివాలయ అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం చంద్ర రావు, కే వెంకటేశ్వరావు, జె శివ భవన్ నారాయణ, బి స్వామినాథ్, ఐ విజయలక్ష్మి, పి ఆదినారాయణ, గోలి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో సత్తా చాటిన ఎఎస్ఎన్ విద్యార్థులు

ఎంపికైన విద్యార్థులతో కళాశాలచైర్మన్ అన్నాబత్తుని శివకుమార్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

గత డిసెంబర్ నుంచి జరిగిన ప్రముఖ మల్టి నేషనల్ సంస్థ సదర్లాండ్ గ్లోబల్ సర్వీసెస్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమ కళాశాల నుంచి 279 మంది విద్యార్థులు ఎంపికయినట్లు కళాశాల చైర్మన్, తెనాలి మాజి శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ తెలియ జేశారు. ఈ సందర్భంగా ఎస్ఎన్ కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. తమ కళాశాలలో ఆఖరి సంవత్సరం చదువుతున్న బిఎస్సి, బికాం, బిసిఎ విద్యార్థులు సదర్ ల్యాండ్ గ్లోబల్ సర్వీసెస్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో ప్రతిభ చాటారని అన్నారు. సంస్థ ద్వారా రూ. 2.4 నుంచి రూ.2.7 లక్షల వరకు వేతనం పొందే అవకాశం లభించిందని చెప్పారు. ఒక మల్టి నేషనల్ సంస్థకు పెద్దమొత్తంలో ఎంపికవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఉత్తమ విద్యార్థులుగా తీర్చి దిద్దిన కళాశాల అధ్యాపక బందానికి అభినందనలు తెలిపారు. పలు గ్లోబల్ సంస్థలతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకుని విద్యార్థులకు వారి కోర్సు లకు తగినట్లు అదనపు సర్టిఫికేషన్స్ చేసే విధంగా ప్రోత్సాహం కల్పిస్తున్నా మని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కొలసాని రాంచంద్ మాట్లాడుతూ 24/7 విధానంలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. ఫలితంగా కళాశాల ద్వారా ప్రతి విద్యార్థి ఉద్యోగ అవకాశం పొందగలిగారని చెప్పారు. మొదటి దశలో స్క్రీనింగ్ టెస్ట్, వర్చువల్ విధానంలో సదర్ల్యాండ్ సంస్థ ప్రాంగణ ఎంపికలు నిర్వహించిందని తెలిపారు. విద్య ద్వారా సమాజంలో కీర్తి, ప్రతిష్టలు పొందొచ్చని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

లేబర్ కోడ్‌ల రద్దు, మద్దతు ధరల చట్టం కోసం రైతు సంఘాల నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు, కార్మికులు

ప్రజాశక్తి - ఫిరంగిపురం

దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఫిరంగిపురం మండల కేంద్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు నిర సిస్తూ రైతులు నిరసన చేపట్టారు. బుధవారం రైతులు సిఐటియు, సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు పోరాడి సాధిం చుకున్న 44 కార్మిక చట్టాల స్థానంలో తెచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని, ప్రైవేటీకరణను వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, అబ్రహం, కోర్సు బాలయ్య, సామ్యూల్, శ్రావణ్ కుమార్, అనోక్, టి రామారావు పాల్గొన్నారు

ఎఎన్‌యు దూరవిద్య డిగ్రీ పరీక్షల ఫలితాలు విడుదల

ఫలితాలు విడుదల చేస్తున్న కళాశాల డైరెక్టర్, సిబ్బంది

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (దూర విద్యా కేంద్రం) గతేడాది అక్టోబర్/ నవంబర్ నెలల్లో నిర్వహించిన డిగ్రీ కోర్సుల పరీక్షల ఫలితాలను బుధ్‌వారం విడుదల చేశారు. దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ ఆచార్య వి. వెంకటేశ్వర్లు కార్యాలయంలో ఫలితాలు విడుదలయ్యాయి. ఆయన మాట్లాడుతూ ఈ ఫలితాల్లో బిఏ, బికాం (జనరల్), (కంప్యూటర్ అప్లికేషన్స్) ఒకటి, రెండు, మూడవ సెమిస్టర్‌ల రెగ్యులర్, సప్లమెంటరీ ఫలితాలు విడుదల చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా దూరవిద్య కేంద్రం పరీక్షల డిప్యూటీ రిజిస్ట్రార్ సయ్యద్ జైనులాబ్దిన్ మాట్లాడుతూ పరీక్షల ఫలితాలకు సంబంధించి అభ్యర్థులు రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఫిబ్రవరి 11వ తేదీలోగా ఒక్కో పేపర్‌కు రూ .770 చెల్లించి ఫిబ్రవరి 14వ తేదీలోగా దూరవిద్య కేంద్రం పరీక్షల కోఆర్డినేటర్ కార్యాలయానికి దరఖాస్తు అందేలా పంపాలని సూచించారు. కార్యక్రమంలో దూరవిద్య పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య డి. రామచంద్రన్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ కృష్ణ వేణి, సిటిపి నిర్మల, సూపరింటెండెంట్ నేలపాటి నాగేశ్వరరావు, ఎల్ ఎస్ రాంబాబు పాల్గొన్నారు.

జీవవైవిధ్య శాస్త్రంపై విస్తృత పరిశోధనలు జరగాలి

జాతీయ సదస్సులో ఎఎన్‌యు రెక్టార్ రత్నషీలామణి

జాతీయ సదస్సులో సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న అతిథులు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

నేటి వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో జీవవైవిధ్యంపై విస్తత పరిశోధనలు జరి గే మానవాళి సంరక్షణకు పాటుపడాలని రెక్టార్ ఆచార్య కే. రత్న షీలామణి అన్నారు. విశ్వ విద్యాలయంలోని జువాలజీ అండ్ ఆక్వాకల్చర్ విభాగాల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన 'రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ టాక్సికాలజీ, ఇమ్యునాలజీ, అండ్ బయోడైవర్సిటీ' అనే అంశంపై ఏర్పాటు చేసిన రెండు రోజుల జాతీయ సదస్సును ముఖ్యఅతిథిగా పాల్గొన్న రెక్టార్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పర్యావరణం, నీటి కాలుష్యం విషతుల్యంగా మారి భవిష్యత్తు ఆందోళనకరంగా మారిందన్నారు. ఎన్నారై మెడికల్ కళాశాల పలమనాలజీ విభాగాధిపతి ఆచార్య ఆర్.రామకష్ణ హెచ్ఐవి, ఎయిడ్స్, కోవిడ్ బారిన పడిన వారు రోగనిరోధక శక్తిని ఎలా పెంపొందించుకోవాలో సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం మాట్లాడుతూ నేటి సమకాలీన సమాజంలో ఇమ్యూనాలజీ, బయోడైవర్సిటీ, టాక్సీ కాలజి వంటి అంశాలపై ప్రజల అవగాహన పెంచుకోవాలని సూచించారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కే. వీరయ్య, తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ పూర్వ రెక్టర్ ఆచార్య ఎం.భాస్కర్ మాట్లాడారు. సదస్సు డైరెక్టర్ ఆచార్య వి. వెంకటరత్నమ్మ మాట్లాడుతూ బయోడైవర్సిటీపై జరుగుతున్న ఈ సదస్సు ద్వారా పరిశోధ కులకు, విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సదస్సులో కో డైరెక్టర్ ఆచార్య పి. పద్మావతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య జగదీష్ నాయక్, అధ్యాపకులు ఆచార్య సుమంత్ కుమార్, ఆచార్య పి.వి.కష్ణ ,ఆచార్య గోపాలరావు పాల్గొన్నారు.

ఇనాం భూసమస్యపై మంత్రికి వినతి

ప్రజాశక్తి - వినుకొండ

నూజెండ్ల మండలంలోని వి.అప్పాపురం గ్రామంలో రైతులు ఎదుర్కొంటున్న ఇనాం భూ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఆ గ్రామం రైతులు రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి, పల్నాడు జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు విన్నవించారు. బుధవారం రాష్ట్ర టిడిపి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావేదికలో రైతులు భూ సమస్యను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అప్పాపురం గ్రామంలో పూర్వం నుంచి రైతులు ఇనాం భూములను సాగు చేసుకుంటూ తరాలుగా జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ రికార్డుల్లో ఇనాం భూములుగా ఉండటం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నట్లు వివరించారు. తక్షణమే సమస్యను పరిష్కరించాలని మంత్రి వద్ద వాపోయారు.

పట్టాదారు పాస్ పుస్తకాలిప్పిస్తాం.. : మంత్రి

స్పందించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్.. వి.అప్పాపురం గ్రామంలో ఇనాం భూ సమస్యను పరిష్కరించి రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇప్పించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. శ్రీకాళహస్తి నడికూడి నూతన రైల్వే లైన్ నిర్మాణానికి భూములు తీసుకుని 22 ఏ లిస్టులో నమోదయి ఉన్నాయనే షాకుతో తో తమకు నష్టపరిహారం అందించలేదని కొత్త జడ్డావారి పాలెం నుంచి పారా సుబ్బులు, గొట్టిపాటి వెంకటేశ్వర్లు, కట్టంపూడి ధనమ్మలు ఫిర్యాదు చేశారు. మూర్తింజా పురం మరెళ్ల వారిపాలెం తదితర గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు విద్యుత్ సమస్యలపై వినతి పత్రాలను అందజేశారు. సమస్యలను ఆయా శాఖల ద్వారా త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్య నిర్వహణ సభ్యులు ముంద్రు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

అమల్లోకి ఎన్నికల కోడ్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కృష్ణా - గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికలు నిర్వహణకు షెడ్యూల్ బుధవారం విడుదల అయింది. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం పల్నాడు జిల్లాలో బుధవారం నుంచి మోడల్ కోడ్ నియమావళి అమలులోనికి వస్తుందని కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఈ మోడల్ కోడ్ నియమావళి బుధవారం నుంచి మార్చి నెల 8వ తేదీ వరకు అమల్లో ఉంటుందని తెలిపారు. జిల్లా, మండల, మున్సిపల్, గ్రామ/వార్డ్ సచివాలయ స్థాయి అధికారులు, ఉద్యోగులు, ప్రైవేట్ సంస్థల అధికారులు, రాజకీయ నాయకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రజలు గమనించాలని కోరారు. మోడల్ కోడ్ నియమావళి అమలులో ఉన్నందున తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించారు. కోడ్ అతిక్రమిస్తే ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పంటల యాజమాన్యంపై అవగాహన

ప్రజాశక్తి - దాచేపల్లి

మండలంలోని పలు ప్రాంతాల్లో రబీ సీజన్ పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయాధికారులు నిర్వహించారు. రబీ వరి పంటలో యాజమాన్యం, రసాయన ఎరువులు తగ్గించి అధిక దిగుబడి సాధించేలా పంటల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. మైక్రో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ద్వారా ఐదు ఎకరాల్లోపు ఉన్న రైతులందరికీ డ్రిప్, స్పింకర్స్ 90శాతం సబ్సిడీతో ఇస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.పాపకుమారి తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట : అచ్చంపేట మండలం కొత్తపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి పి వెంకటేశ్వర్లు కంది పంటను పరిశీలించారు. పంట పూత దశలో ఉన్నందున మారుక మచ్చల పురుగు ఆశించే అవకాశం ఉందని.. తగు నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.

మాజీ ఎమ్మెల్యే నాగిరెడ్డికి నివాళులు

ప్రజాశక్తి - వెల్దుర్తి

మాజీ ఎమ్మెల్యే జూలకంటి నాగిరెడ్డికి ఆయన కుమారుడు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి బుధవారం నివాళులు అర్పించారు. వెల్దుర్తి మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే జూలకంటి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పల్నాడు ప్రాంత అభివృద్ధికి కృషి చేసి సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్న మహోన్నత వ్యక్తి నాగిరెడ్డి అని కొనియాడారు. మాచర్ల గురజాల శాసనసభ్యునిగా పనిచేసిన సమయంలో ఆయా ప్రాంతాల అభివృద్ధికి, కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేసేవారని గుర్తు చేశారు. కార్యక్రమంలో వెల్దుర్తి మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మాచర్ల పట్టణంలో...

మాచర్ల : మాచర్ల పట్టణంలో టీడీపీ నాయకులు కొమెర దుర్గరావు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి నాగిరెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. నాగిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సురేష్, కొమెర శివ, షేక్ జాని బాషా, కొమెర శ్రీను, నార్ల రాములు, మాచర్ల బాబు, కంభంపాటి దానం బాబు, దేరంగుల పెద్ద దసరయ్య, మంజుల వెంకటేశ్వర్లు ,బత్తుల కుమార్ చల్లా వెంకటేశ్వర్లులు పాల్గొన్నారు.

గ్రామాలాభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఉత్తమ పంచాయతీ సర్పంచ్‌గా న్యూఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకలలో అవార్డు అందుకున్న యడ్లపాడు మండలం సందేపూడి గ్రామ సర్పంచి మద్దినీడి శివరామకృష్ణను తన నివాసరం వద్ద బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన చిలకలూరిపేట నియోజకవర్గం పరిధిలోని సందేపూడి గ్రామానికి ఉత్తమ సర్పంచిగా దేశ స్థాయిలో అవార్డు అందుకోవడం గొప్ప విషయమన్నారు. ప్రజల కోసం శ్రమించిన వారిని ప్రభుత్వం ఎల్లప్పుడూ

ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు షేక్, కరిముల్లా, తేళ్ల సుబ్బారావు, జవ్వాజి మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్యశిబిరం

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండ న్యాయవాద సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ఎంవీ రెడ్డి కంటి ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించారు. ఈ శిబిరాన్ని వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి మహతి ప్రారంభించినారు. ఉచితంగా కంటి పరీక్షలు చేసి.. రాయితీపై కంటి అద్దాలు, మందులు అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కెఎస్ఎంవి నాయుడు, కార్యదర్శి పఠాన్ గౌస్ మొహిద్దిన్ ఖాన్, వైస్ ప్రెసిడెంట్ గాలి నాగరాజు, సంయుక్త కార్యదర్శి ఎలవర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు తిరస్కరించినా జగన్ బుద్ధి మారలే : జీవీ

ప్రజాశక్తి - వినుకొండ

అరాచకాలు, దుర్మార్గాలు, అవినీతి, దోపిడీ పాలన సాగించిన వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించినా జగన్ బుద్ధి మారడం లేదని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. 2014-19 మధ్య చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి, ఆదాయం, ఉద్యోగాల కల్పనలో నంబరు 1గా నిలిపితే.. జగన్ ఐదేళ్లలో రూ.పదిన్నర లక్షల కోట్లు అప్పులు, అవినీతితో అధోగతి పాల్జేశారని మండిపడ్డారు. జగన్ వదిలిపోయిన రూ.22వేల కోట్ల పెండింగ్ బిల్లులు ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన తర్వాత చెల్లించామని, అయినా ఇంకా తమపై బురదజల్లాలని చూడడం దుర్మార్గామని అన్నారు. బుధవారం వినుకొండలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సూపర్‌సిక్స్‌లో భాగంగా ప్రకటించిన ప్రతి పథకమూ అమలు చేస్తామని ఆయన తెలిపారు. సీఎంగా చంద్రబాబు ఉన్నారు కాబట్టి జగన్ చేసిన ఆర్థిక విధ్వంసాన్ని తట్టుకుని తిరిగి సంక్షేమం, అభివృద్ధికి బాటలు వేస్తున్నారన్నారు. డిగ్రీ విద్యార్థులకు

రూ.2,832 కోట్లు, చిక్కీలు, కోడిగుడ్లకు రూ.256కోట్లు, వసతి దీవెనకు రూ.989 కోట్లు, ఆరోగ్య శ్రీకి రూ.1800 కోట్లు, ధాన్యానికి రూ.1600 కోట్లు, ఉద్యోగులకు రూ.20వేల కోట్లు, సాగునీటి కాంట్రాక్టర్లకు రూ. 19వేల కోట్లు, గృహనిర్మాణానికి రూ.7,800 కోట్లు, ఉపాధి హామీకి రూ. 2,100 కోట్లు ఎందుకు బకాయి పెట్టారని జగన్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. జగన్ కేవలం తన స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టించాడని, విధ్వంసకర ఆర్థిక విధానాలతో రుణాల విష వలయంలోకి నెట్టేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖ రుషికొండ ప్యాలెస్ కోసం రూ.వందల కోట్లు ఖర్చు పెట్టారని.. సొంత పత్రిక, టీవీకి యాడ్లకు, వైకాపా కార్యకర్తలు, సోషల్ మీడియా టీమ్, సాక్షి ఉద్యోగులకు రూ.వేల కోట్లు ఖర్చు పెట్టి దోచుకున్నారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పిల్లల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు మాత్రం ఇవ్వలేక పోయారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, పౌరసేవల సిబ్బందికి నెలల తరబడి జీతాలు చెల్లించకుండా పస్తులు ఉండేలా చేశారని.. వైసీపీ కార్యకర్తలు, సోషల్ మీడియా సిబ్బందికి మాత్రం జీతాలు చెల్లించారని, దీనికి ఏమని సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఫలితంగానే రాష్ట్ర బడ్జెట్ మొత్తమే రూ.3 లక్షల కోట్లు అయితే జగన్ చేసిన అప్పులకు ఏడాదికి రూ.71వేల కోట్లు చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. తెచ్చిన లక్షల కోట్ల అప్పుల్లోనూ కేవలం కాగితాలపై ఖర్చులు చూపించి దారి మళ్లించి దోచుకున్నారని, అందుకే జగన్‌రెడ్డి చరిత్రహీనుడిగా మిగిలిపోయారని ఎద్దేవా చేశారు.

మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని తెలిపారు.

జీవో 107, 108లను రద్దు చేయాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పేద విద్యార్థులకు మెడికల్ విద్యను దూరం చేసే జీఓ నంబరు 107, 108 లను రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ డిమాండ్ చేశారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) పల్నాడు జిల్లా సమితి సమావేశం బుధవారం నిర్వహించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యా వ్యాపారీకరణకు శ్రీకారం చుట్టిందన్నారు. విద్యలో అత్యున్నతమైన వైద్య విద్యను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. అధికారంలోకి రాకముందు మెడికల్ విద్యార్థులకు శాపంగా మారిన జీఓ నెం. 107, 108 లను రద్దు చేస్తామని ప్రస్తుత మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆ జీవోలు ఊసే తీసుకురాలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న 12 మెడికల్ కళాశాలలను తాము నిర్వహించలేమని ఎన్ఎంసికి ప్రభుత్వం లేఖ రాయడం దౌర్భాగ్యన్నారు. దీని వల్ల వందల సంఖ్యలో సీట్లు విద్యార్థులు కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు.

ముమ్మరంగా పశువైద్యశిబిరాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలంలో ఈ నెల 20 నుంచి ప్రారంభమైన పశువైద్య శిబిరాల గ్రామాలలో ముమ్మరంగా కొనసాగుతున్నాయి. 10వ రోజైన బుధవారం మండలంలో కర్లకుంట, కొత్తపల్లి, మునమాక గ్రామాలలో శిబిరాలు నిర్వహించారు. కర్లకుంట గ్రామంలో టిడిపి రాష్ట్ర యువనాయకులు వడ్లమూడి వెంకటకిషోర్ ప్రారంభించారు. మండలంలో కొత్తపల్లి గ్రామంలో జరుగుతున్న పశువైద్యశిబిరాన్ని పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రామారావు పర్యవేక్షించారు. రాష్ట్ర

ప్రభుత్వం పశువైద్యశాఖ ద్వారా పశువులకు అందిస్తున్న సేవలు, పథకాలు గురించి వివరించారు. ఆయా గ్రామాలలో జరిగిన పశు వైద్యశిబిరాల్లో డాక్టర్ సాయి మహేష్ రెడ్డి, డాక్టర్ వంశీ ప్రసాద్ సేవలందించారు. వివిధ వ్యాధులకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా నట్టల నివారణ మందులు అందజేశారు.

చిలకలూరిపేట : మండల పరిధిలోని కావూరు, లింగంగుంట్ల గ్రామాలలో బుధవారం పశు వైద్య శిబిరాలను కావూరు పశువైద్యాధికా పి.రవీంద్ర, డాక్టర్ పి.దీప్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల్లో మొత్తం124 గేదెలకు, దూడలకు నట్టల నివారణ మందులను ఉచితంగా సరఫరా చేశారు. 21 గేదెలకు గర్భకోశ వ్యాధికి సంబంధించిన చికిత్స చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు తూబాటి కిషోర్, కె.హనుమంతరావు, పొదిలి జగన్నాథం, బొప్పుడి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అనధికార ఫ్లెక్సీలను తొలగించాలి : కమిషనర్

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

పట్టణంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా ఏర్పాటు చేసిన అనధికార ఫ్లెక్సీలు, బ్యానర్లను వెంటనే స్వచ్ఛందంగా తొలగించాలని మున్సిపల్ కమిషనర్ వేణుబాబు హెచ్చరించారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. తపట్టణంలోని ప్రధాన రహదారుల వెంట, జంక్షన్స్ ప్రాంతాల్లో అనధికారికంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బ్యానర్ల వల్ల ప్రజలు, వాహనాల రాకపోకలకు ప్రమాదంగా మారినట్లు చెప్పారు. ఇటువంటి ఫ్లెక్సీలు, బ్యానర్లను మూడు రోజుల్లోగా సంబంధిత వ్యక్తులు ఎవరికి వారు తొలగించాలని స్పష్టం చేశారు. అనధికార డిజిటల్, హోర్డింగ్‌ల ప్రకటనలకు మున్సిపాలిటీ నుంచి అనుమతులు పొందవచ్చునని తెలిపారు.

తెనాలిలో రౌడీ మూకల ఆగడాలు

- వరుస దాడులతో స్థానికుల బెంబేలు
- ఫోన్ చేస్తే స్పందించలేదని చిరువ్యాపారిపై దాడి

ప్రజాశక్తి-తెనాలి

పట్టణంలో రౌడీ షీటర్ల ఆగడాలు రోజురోజుకూ పెచ్చుమీరుతున్నాయి. వ్యాపారులపైన, సామాన్యుల మీద విచక్షణారహితంగా దాడులకు తెగబడుతున్నారు. మూడు వారాల వ్యవధిలో జరిగిన దాడులే ఇందుకు నిదర్శనం. దీంతో ప్రజలు వణికిపోతున్నారు. అయితానగర్‌కు చెందిన ఓ రౌడీషీటర్ గురువారం స్థానిక ప్రకాశం రోడ్‌లో చిరు వ్యాపారం చేసుకునే మల్లెపాడు ప్రాంతానికి చెందిన శ్రీరామ్ రాజుపై విచక్షణారహితంగా స్కూటర్ తాళంతో దాడి చేశాడు. సమోసాతో పాటు బెల్లం టీ స్టాల్ నిర్వహిస్తూ శ్రీరామ్ రాజు జీవనం సాగిస్తున్నాడు. అతని షాపు వద్దకు కొద్దిరోజులుగా వచ్చి వెళుతున్న అయితా నగర్ ప్రాంతానికి చెందిన ఓ రౌడీషీటర్ కొంతకాలంగా అతనితో సన్నిహితంగా ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం తనను ఇంటి వద్ద నుంచి బజారులో దించాల్సిందిగా శ్రీరామ్ రాజుకు ఫోన్ చేశాడు. వెంటనే స్పందించిన శ్రీరామరాజు.. తన ద్విచక్ర వాహనంపై పట్టణంలో దించి వెళ్లిపోయాడు. తిరిగి మధ్యాహ్న సమయంలో రౌడీ షీటర్ మరలా ఫోన్ చేసి, తనను ఇంటి వద్ద దించడానికి రావాల్సిందిగా బాధితుడిని కోరాడు. తన కుమార్తెను పాఠశాల నుంచి ఇంటికి దించాల్సి ఉందని, తాను రాలేనని చెప్పడంతో ఆగ్రహించిన ఆ వ్యక్తి.. బాధితుని షాపు వద్దకు వచ్చాడు. శ్రీరామ్ రాజు ద్విచక్ర వాహనంపై ఎక్కి పాత ప్రభుత్వ వైద్యశాల ముందు ఉన్న రోడ్డులోకి తీసుకువెళ్లి, అక్కడ అతని చెవిపై స్కూటీ తాళంతో దాడి చేశాడు. స్థానికులు గమనించి క్షతగాత్రుని ఆసుపత్రికి తరలించారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

మూడు వారాల క్రితం ఇదే తరహాలో..

మూడు వారాల క్రితం చెంచుపేటకు చెందిన ఓ రౌడీ షీటర్ దుస్తులు కొనేందుకు ఓ మార్వాడి నిర్వహిస్తున్న షాపునకు వెళ్లాడు. బిల్లు చెల్లించే క్రమంలో అతనితో ఘర్షణ పడి ఇనుప రాడ్‌తో దాడి చేశాడు. క్షతగాత్రుడి ఫిర్యాదుతో పట్టణ వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. వారం రోజుల క్రితం పట్టణంలోని ఓ బంగారపు షాపులో పనిచేసే తెలప్రోలు గ్రామానికి చెందిన సుభాని పై అదే గ్రామానికి చెందిన ఆఫ్తర్, మరో యువకునితో కలిసి పట్టపగలు నడిరోడ్డుపై కత్తితో దాడి చేశాడు. తీవ్ర గాయాలపాలైన బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఇలా పట్టణంలో జరుగుతున్న వరుస దాడులు ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురి చేస్తున్నాయి. రౌడీ షీటర్ల ఆగడాలతో బెంబేలెత్తుతున్న ప్రజలు.. కనీసం ఫిర్యాదు చేయడానికి కూడా భయపడుతున్నారు. తాజాగా జరిగిన రౌడీషీటర్ దాడ పై టూ టౌన్ సిఐ రాములనాయక్ స్పందించారు. ఆసుపత్రిలో బాధితుని నుంచి వివరాలు సేకరిస్తున్నట్లు చెప్పారు. బాధితుని ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.

దాడిలో గాయపడిన శ్రీరామ్‌రాజు, సుభానీ(ఫైల్ ఫొటో)

పశువుల సంరక్షణకు చర్యలు

దూడలకు నట్టల నివారణ మందు వేస్తున్న డాక్టర్ స్వాతి

ప్రజాశక్తి - పెదనందిపాడు

పశువుల సంరక్షణకు, పోషకుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పలువురు పశు వైద్యాధికారులు తెలిపారు. పెదనందిపాడు మండలంలోని నాగభైరువారిపాలెంలో బుధవారం పశు ఆరోగ్య శిబిరాన్ని వెటర్నరీ డాక్టర్ స్వాతి విమల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 38 గేదెలకు, 63 దూడలకు నట్టల నివారణ మందు వేశామని తెలిపారు. 17 పశువులకు చూడి పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. 23 గేదెలకు గర్భకోశ వ్యాధి పరీక్షలు చేశామన్నారు. ఈ పశు ఆరోగ్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిబ్బంది ఎం.వి.సుజాత లక్ష్మి, ఎం.కావ్య, జాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

315 పశువులకు నట్టల నివారణ మందుల పంపిణీ

తుళ్లూరు : రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరులో పశువైద్య శిబిరం నిర్వహించారు. 315 పశువులకు, 71 లేగ దూడలు, 756 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు, 350 కోళ్లకు వ్యాక్సిన్‌లు వేశారు. వైద్య శిబిరంలో తుళ్లూరు పశువైద్య శాల సహాయ సంచాలకులు ఎ.మురళీకృష్ణ, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ప్రవీణ, ఎల్ఎస్ఎ మంత్రు నాయక్, వై.కిషోర్, గోపాల మిత్రలు సుబ్బారావు, బి.రాజు, జడ్పీటీసీ మాజీ సభ్యులు దామినేని శ్రీనివాసరావు, బండ్ల పట్టాభిరామయ్య, జమ్ముల అనిల్, హరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ గృహకల్పలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని చౌడవరం రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో మౌలిక వసతులను కల్పించడానికి తగిన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కమిషనర్ చౌడవరంలోని రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో తాగునీటి సరఫరా, పారిశుధ్య పనులను పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చౌడవరం రాజీవ్ గృహకల్పలో నివసించే ప్రజలకు నగరపాలక సంస్థ నుంచి మౌలిక వసతులు కల్పించాలన్నారు. బ్లాకల పరిసరాల్లో పనికిరాని మొక్కలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రెండురోజుల్లో చుట్టూ ఉన్న జంగిల్ క్లియరెన్స్ చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బోర్ల మరమ్మతులు చేయాలని, అవసరమైతే నూతన మోటార్ల కొనుగోలుకు చర్యలు తీసుకోవాలన్నారు. అపార్ట్మెంట్‌పైన ఉన్న నీటి ట్యాంక్‌లు, వాటిలో ప్రస్తుతం వినియోగంలో ఉన్నవాటికి నీటిని పంపింగ్ చేయాలని ఏఈని ఆదేశించారు. నివాసాలకు ఆస్తిపన్ను వేయడానికి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారిని ఆదేశించారు. చెత్తసేకరణ, డ్రైన్లు శుభ్రం చేయాలని సూచించారు. రోడ్లమీద, అపార్ట్మెంట్ ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు వేసే వారిని గుర్తించి అపరాధ రుసుం విధించాలన్నారు. తొలుత తోట ప్రజారోగ్య మస్టర్ పాయింట్‌ను పరిశీలించారు. ప్రజారోగ్య విభాగంలో సూపర్వైజర్ల పోస్టులు లేవని, డివిజన్ పరిధిలో సూపర్వైజర్లు ఉన్నారని ఇన్స్పెక్టర్‌పై ఆగ్రహం వ్యక్తంచేసి, ఇప్పటి వరకు ఆ పేరుతో ఉన్న వారికి పారిశుధ్య పనులు కేటాయించాలని, లేకుంటే ఇన్స్పెక్టర్లపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పర్యటనలో డిఈఈ సతీష్, ఏఎంహెచ్ఓ ఆనందకుమార్, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎన్జీ రంగా విశ్వ విద్యాలయాన్ని సందర్శించిన ఫ్లోరిడా బృందం

ప్రజాశక్తి - తాడికొండ

ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని యూనివర్సిటీ ఆఫ్ ఫ్లోరిడా నుంచి వచ్చిన ఐదుగురు సభ్యుల బృందం బుధవారం సందర్శించింది. విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మి బృంద సభ్యులకు పలు అంశాలను వివరించారు. దేశంలోని వ్యవసాయ స్థితిగతులు, ఇతర అంశాలపై పరస్పర సహకారం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డ్రోన్ల పరిశోధనలు, విద్యార్థుల మార్పిడి ప్రక్రియపై చర్చించారు. కార్యక్రమంలో జే స్కోట్ యాంగిల్, అడిగెబోలా, డాక్టర్ విజయ్‌గోపాల్, జస్మీత్ పాల్గొన్నారు.

ఫ్లోరిడా బృంద సభ్యులతో యూనివర్సిటీ అధికారులు

ప్రాథమికోన్నత పాఠశాలల రద్దు ఆపాలి..

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ప్రాథమిక ఉన్నత పాఠశాలల రద్దును ఆపాలని ఎస్ టి యు ఏపీ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎస్ఎం సుభాని బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. హాజరు శాతాన్ని లెక్కకట్టి ప్రాథమికోన్నత పాఠశాలలను రద్దు చేయడం సరైన శాస్త్రీయ పద్ధతి కాదని పేర్కొన్నారు. పేదవాడికి విద్యను అందించడంలో లాభనష్టాలు చూసుకోవడానికి ఇవేవీ ప్రైవేటు పాఠశాలలు కావని పేర్కొన్నారు. పేద విద్యార్థులను చదువుకు దూరం చేయవద్దని విజ్ఞప్తి చేశారు.

ఆడపిల్లలను రక్షిద్దాం..

ప్రజాశక్తి - పెదనందిపాడు

మండలంలోని నాగులపాడు గ్రామంలో బీసీ కాలనీ అంగన్వాడీ సెంటర్ బద్ద బుధవారం భేటీ బచావో.. భేటీ పఢావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం సుజాత మాట్లాడుతూ.. ఆడపిల్లల రక్షణ చట్టాలపై వివరించారు. బాల్యవివాహాలను అరికట్టవలసిన ఆవశ్యకతపై మహిళా పోలీస్ జి.కృష్ణకుమారి అవగాహన కల్పించారు. ఆడపిల్లలను చదివించడం వల్ల వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ వై.రాజ్యలక్ష్మి తెలిపారు. వారి హక్కులను కాపాడతామని ప్రతిజ్ఞ చేయించారు.

కమిషనర్‌కు సన్మానం

ప్రజాశక్తి - దాచేపల్లి

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ కమిషనర్‌గా కలెక్టర్ నుండి మీదుగా అవార్డు అందుకున్న దాచేపల్లి నగర పంచాయతీ కమిషనర్ వెంకట అప్పారావును ఇండిపెండెంట్ కౌన్సిలర్ షేక్ షరీఫ్, మాజీ ఎంపీపీ అంబటి శేషగిరిరావు, అంబటి మల్లికార్జున్, గద్దెల వేదమని సన్మానించారు.

అవార్డు పొందిన తహశీల్దార్‌కు సత్కారం

ప్రజాశక్తి అచ్చంపేట

ఉత్తమ తహశీల్దార్‌గా గణతంత్ర వేడుకల్లో పురస్కారాన్ని పొందిన అచ్చంపేట తహశీల్దార్ జి.శ్రీనివాస్ యాదవ్‌ను రెవెన్యూ అధికారులు, టిడిపి నాయకులు బుధవారం సత్కరించారు. అనంతికాలంలోనే పలు సమస్యలను పరిష్కరిస్తూ ఐదుసార్లు ఉత్తమ తహశీల్దార్‌గా అవార్డు పొందటం గర్వకారణమన్నారు. సత్కరించిన వారిలోలో టిడిపి నాయకులు నందిగామ ఆశీర్వాదం, వెనిగండ్ల కోటయ్య, తిరవాయిపాటి ఆంజనేయులు షేక్ కాసుల, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

తహశీల్దార్‌కు అభినందనలు

ప్రజాశక్తి-తెనాలి

ఉత్తమ అధికారిగా ప్రశంసలందుకున్న తహసీల్దార్ కెవి గోపాలకృష్ణను రెడ్ క్రాస్ తెనాలి శాఖ బృందం బుధవారం అభినందించింది. రిపబ్లిక్ డే వేడుకలలో భాగంగా గుంటూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి చేతుల మీదుగా ఉత్తమ తహసీల్దార్‌గా కె.వి.గోపాలకృష్ణ ప్రశంసలు అందుకున్న విషయం తెలిసిందే. రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ కూడా తహసీల్దార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ నేపథ్యంలో ఆయనను రెడ్ క్రాస్ కార్యదర్శి ఎం.భానుమతి, కోశాధికారి శ్రీమన్నారాయణ, యూనిట్ సభ్యులు కలిసి సత్కరించారు.

ఫిర్యాదుతో స్పందించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - అమరావతి

అమరేశ్వర స్వామి దేవస్థానంలో కొంతమంది తెలియక చెప్పులతో ప్రాకారాల్లో ప్రవేశించినట్లు స్థానికులు గుర్తించారు. దీంతో అమరావతి న్యాయవాది బెల్లపు సుబ్బారావు.. డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమం ద్వారా దీనిపై ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్.. దేవస్థానం అధికారులకు పలు సూచనలు చేశారు. దేవస్థాన ప్రవేశద్వారాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి చెప్పుల తొలగింపును అమలు చేయాలని ఆదేశించారు.

స్టాండింగ్ కమిటీకి ఇద్దరు నామినేషన్ల ఉపసంహరణ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ స్థాయి సంఘ ఎన్నికల్లో భాగంగా 57వ డివిజన్ కార్పొరేటర్ పఠాన్ రిహాన, 19వ డివిజన్ కార్పొరేటర్ తేలుకుట్ల హనుమాయమ్మ తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారని నగర పాలక సంస్థ అదనపు కమిషనర్, స్టాండింగ్ కమిటి ఎన్నికల అధికారి చల్లా ఓబులేసు తెలిపారు. జిఎంసి స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు 17 మంది కార్పొరేటర్లు నామినేషన్లు దాఖలు చేశారని, వారిలో ఇద్దరు నామినేషన్లు ఉప సంహరించుకున్నారన్నారు. నామినేషన్ల ఉపసంహరణకు నేడు మధ్యాహ్నం 3 గంటల వరకూ గడువు ఉందన్నారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం తుది జాబితా ప్రకటిస్తామని చెప్పారు. ఫిబ్రవరి 3వ తేదీ ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో ఎన్నికలు జరుగుతాయని తెలిపారు.

నామినేషన్ ఉపసంహరించుకుంటున్న పఠాన్ రిహాన

వైద్య రంగానికి వన్నె తెచ్చిన డాక్టర్ నాగేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

భారతదేశంలోనే రెండవ అత్యుత్తమ అవార్డు అయిన పద్మ విభూషణ్ కు ఎంపిక అవడం ద్వారా డాక్టర్ నాగేశ్వరరెడ్డి వైద్య రంగానికి వన్నె తెచ్చారని సీనియర్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి తెలిపారు. పద్మ విభూషణ్ అవార్డుకు ఎంపికైన నేపథ్యంలో డాక్టర్ నరేంద్ర రెడ్డి బుధవారం హైదరాబాదులోని ఏ ఐ జి హాస్పిటల్ లో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి కలిసి అభినందనలు తెలిపారు నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా సమయంలో కోట్లాది మంది భారతీయులకు ధైర్యం చెప్పి ఆహార నియమాలు పాటించేలా చేసి లక్షలాది మందిని కాపాడారని గుర్తు చేశారు. వైద్య రంగంలో విశేష కృషి చేసి తమకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. పద్మవిభూషణ్‌కు ఎంపిక అవ్వడం రెండు తెలుగు రాష్ట్రాల వైద్యులకు గర్వకారణమని డాక్టర్ బూసిరెడ్డి నరేంద్ర రెడ్డి పేర్కొన్నారు.

డబ్బుతో కొనాల్సిన అవసరం లేదు

కార్పొరేటర్ల చేరికపై పెమ్మసాని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో కార్పొరేటర్లను డబ్బులతో కొనుగోలు చేస్తున్నామని మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన విమర్శలు సరికాదని ఈ ప్రక్రియ వైసిపి వారికి అలవాటని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గుంటూరులో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. బుర్ర వున్న వాళ్ళ ఎవ్వరూ కార్పొరేటర్లను కొనుగోలు చేయరు..ఈ అవసరం మాకు లేదు...అభివృద్ధి పనులు చేస్తామన్న నమ్మకంతో వారు వస్తున్నారని ఆయన తెలిపారు. అంబటి వ్యాఖ్యలు దారుణమని అయినా ఏది బడితే అది మాట్లాడే ఆయన్ను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. మేము చేస్తున్న అభివద్ధి చూసి వైసిపి కార్పొరేటర్ లు క్యూ లు కడుతున్నారని , కౌన్సిల్‌లో వైసిపి వారి తీరు నచ్చక మా వైపు వస్తున్నారని తెలిపారు. గుంటూరు అభివద్ధిని అడ్డుకుంటూ ఉంటే చూస్తూ ఊరుకుంటామా..? ప్రస్తుతం మా టార్గెట్ స్టాండింగ్ కౌన్సిల్ సమావేశమా ,ఆ తరువాత జరిగే వ్యవహారమా మీరే చూస్తారన్నారు. గుంటూరు అభివృద్ధికి ఏది అవసరం ఐతే అది చేసుకుంటూ పోతామన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

రేపటి నుండి ప్రజాసాహిత్య, కళా, సాంస్కృతిక సభలు

ప్రజాశక్తి-గుంటూరు

అఖిలభారత ప్రజాసాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో జనవరి 31, ఫిబ్రవరి 1, 2 తేదీల్లో గుంటూరులో నిర్వహిస్తున్న ప్రజా సాహిత్య, కళా, సాంస్కృతిక సభలను విజయవంతం చేయాలని ఎఐపిఎల్‌సిఎఫ్ నాయకులు తెలిపారు. బుధవారం బ్రాడీపేటలోని ఎస్‌హెచ్ఒ సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎఐపిఎల్‌సిఎఫ్ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రవిబాబు, జనసాహితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి.అరుణ మాట్లాడుతూ తిరోగమన, దోపిడీ సంస్కృతికి వ్యతిరేకంగా ప్రగతిశీల, ప్రజాస్వామిక సంస్కృతీ విలువల కోసం సాగిన సమస్త ఉద్యమాల్లో ప్రజాసాహిత్యం, కళలు గణనీయమైన పాత్రను నిర్వహించాయన్నారు. ఆ అనుభవాల వెలుగులో మతతత్త్వ ఫాసిస్టు నియంతృత్వ ధోరణులకు వ్యతిరేకంగా నూతన ప్రజాతంత్ర సంస్కృతిని నిర్మించుకొనే క్రమంలో 'అఖిల భారత ప్రజాసాహిత్య సాంస్కృతిక వేదిక' గుంటూరులో ఈ సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సభలో పశ్చిమబెంగాల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, బీహార్, ఒడిషా, ఢిల్లీ, ఝార్ఖండ్, మహారాష్ట్ర, కేరళ, కర్ణాటక తదితర రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. జనవరి 31, ఫిబ్రవరి 1 తేదీల్లో స్థానిక ఎన్‌జిఒ కళ్యాణ మండపంలో, ఫిబ్రవరి 2న రెవెన్యూ ఉద్యోగుల హాల్‌లో ఈ సభలు జరుగుతాయన్నారు. మొదటిరోజు సాహిత్య సభ, మిగిలిన రెండు రోజులు మన రాష్ట్రం వారితో సహా ఇతర రాష్ట్రాల నుండి వచ్చే కళాకారులతో కళా సాంస్కృతిక ప్రదర్శనలు వుంటాయని తెలిపారు. ప్రజలు, సాహిత్య కళాభిమానులు, ప్రగతిశీల శక్తులు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎఐపిఎల్‌సిఎఫ్ ఉపాధ్యక్షులు దివికుమార్, కోశాధికారి రమణప్రసాద్, ప్రజాకళా సమాఖ్య టి.శ్రీదేవి పాల్గొన్నారు.

మిర్చి రైతుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి హామీ

ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రం వ్యాప్తంగా, ప్రధానంగా ఉమ్మడి గుంటూరు జిల్లా మిర్చి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని, దిద్దుబాటుకు వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారని టీడీపీ ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు తెలిపారు. ఈ నెల 12న సీఎం కి మిర్చి రైతుల సమస్యలపై లేఖ రాయటంతో పాటుగా.. మంగళవారం జరిగిన పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మరోమారు సీఎం దృష్టికి తీసుకెళ్లినప్పుడు ఆయన సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. రైతుల కష్టాలను అర్థం చేసుకుని, మార్కెట్ ధరల స్థిరీకరణకు చర్యలు చేపట్టనున్నట్లు హామీ ఇచ్చారని, మిర్చి ధరల క్షీణత, ఉత్పత్తి వ్యయాలు, తెగుళ్ల ప్రభావం వంటి అంశాలపై సమగ్ర పరిష్కార చర్యలు త్వరలోనే అమలులోకి రానున్నాయని వెల్లడించారు. గుంటూరు జిల్లా వ్యాప్తంగా మిర్చి రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు.. గత ఏడాదితో పోలిస్తే ఈ మిర్చి వంగడాలకు క్వింటాలు కి సగటు ధర సగానికి పైగా తగ్గిందని, ప్రీ-సీజన్ అమ్మకాల సమయంలో ఈ గణనీయమైన తగ్గుదల ఉంటుందని, ఫిబ్రవరి చివరి నాటికి ప్రధాన పంట సీజన్ అంచనా వేయబడటంతో, క్వింటా లుకు ఈ నష్టం మరింత పెరిగే అవకాశం ఉందని, ఫలితంగా ఒక్కో రైతుకు ఎకరాకు సగటున రూ.60 వేల వరకు నష్టం వాటిల్లే అవకాశాలున్నాయని సీఎంకి ఎంపీ లావు వివరించారు. ప్రపంచ మార్కెట్లో మార్పుల కారణంగా మిర్చి ఎగుమతులు తగ్గి, రైతులపై ప్రతికూల ప్రభావం పడిందని, బ్లాక్ థ్రిప్స్ వ్యాధి ప్రభావంతో కొత్త తెగులు వల్ల పంట దిగుబడి తగ్గడంతో రైతుల ఆదాయం మరింత దెబ్బతిందని, ఎరువులు, పురుగు మందుల ధరల పెరుగుదలతో రైతుల పెట్టుబడుల భారం పెరిగిందని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నపుడు తక్షణమే వ్యవసాయ, మార్కెటింగ్, వాణిజ్య శాఖలను అప్రమత్తం చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారని పేర్కొన్నారు. మిర్చి రైతుల రుణ భారాన్ని తగ్గించే చర్యలు తీసుకుంటామని, నష్టపోయిన రైతులకు తగిన విధంగా సాయం చేస్తామని, తెగుళ్ల నియంత్రణ కోసం వ్యవసాయ శాస్త్రవేత్తల ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, మార్కెట్ ధరల స్థిరీకరణ కోసం కొత్త విధానాల రూపకల్పన చేయాలని కూడా అధికారులకు ఆదేశిస్తామని తెలిపారని ఎంపీ లావు చెప్పారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుకు మిర్చి సమస్యలు తెలుపుతున్న ఎంపి శ్రీకృష్ణదేవరాయులు

డిజిపికి నమస్కరిస్తున్న పోలీస్ డాగ్

కెన్నెల్ గదిని ప్రారంభిస్తున్న డిజిపి

డిజిపికి మొక్కను బహుకరిస్తున్న ఐజి

గంజాయి రహితంగా ఆంధ్రప్రదేశ్ : డిజిపి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలోని జిల్లా పోలీస్ కార్యాలయాన్ని బుధవారం డిజిపి ద్వారక తిరుమలరావు సందర్శించారు. ఈ సందర్భంగా గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఎస్.పి కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసు బ్యాండ్ తో ఘన స్వాగతం పలికారు. పోలీసు సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఎస్.పి కార్యాలయ ప్రాంగణ పరిసరాలను పరిశీలించారు. పోలీసు ప్రధాన కార్యాలయ ఆవరణలో రూ .10 లక్షలతో నిర్మించిన డాగ్ స్క్వాడ్ బిల్డింగ్‌ను డిజిపి ప్రారంభించిన అనంతరం కార్యాలయ ఆవరణలో డిజిపి ద్వారకా తిరుమలరావు గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి మొక్కలు నాటారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జిల్లా పోలీసు అధికారులతో మాట్లాడుతూ నేరాలు చేయాలనే ఉద్దేశం నేరస్తులకు రాకూడదనేది ప్రథమ లక్ష్యమని అందుకోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నామని దీనిలో భాగంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దాతలు సైతం ముందు కొచ్చి వారి వారి ప్రాంతాల్లో కెమెరాలు అమర్చు కోవాలన్నారు. బందో బస్తులు, తిరునాళ్ళు, ఉత్సవాలు మొదలగు కార్యక్రమాల సమయంలో డ్రోన్ లు, సీసీ కెమెరాలు, బాడీ ఓన్ కెమెరాలు ఇతర సాంకేతికతను వినియోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామ న్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని గంజాయి రహిత రాష్ట్రంగా రూపుదిద్దటానికి అన్ని విధాల కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మహిళలపై జరిగే నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నామన్నారు. పల్నాడు జిల్లాలో నరసరావుపేట, సత్తెనపల్లి, గురజాల సబ్ డివిజను లలో ఒక్కొక్క సబ్ డివిజన్ కు 5 డ్రోన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా డిజిటల్ బారికేడింగ్ పల్నాడు జిల్లాలో ఏర్పాటు చేసినట్లు వాటి వినియోగం గురించి తెలిపారు. ప్రస్తుతం సైబర్ నేరాలు ఎక్కువ అయ్యాయని నియంత్రించడానికి ప్రజలకు మరియు విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ సూరజ్ దనుంజయ్ గనోరే, జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

మొక్క నాటి నీరు పోస్తున్న గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి

కోటప్పకొండ తిరుణాళ్లకు పటిష్ట ఏర్పాట్లు : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వచ్చే నెల 26న జరిగే కోటప్పకొండ తిరునాళ్లలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా, భక్తులకు అసౌకర్యం కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కోటప్పకొండ వద్ద మహాశివరాత్రి ఉత్సవాల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులు కొండ క్రింద బస్సు ఎక్కినప్పటి నుండి దర్శనానంతరం కొండ దిగే వరకు జాగ్రత్తగా తగు భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. తాగు నీటి సమస్య తలెత్తకుండా మంచి నీటి వసతి ఏర్పాటు చేయాలని ఎండ తీవ్రతకు భక్తులు ఇబ్బంది పడకుండా అవసరమైన చోట మ్యాట్లు ఏర్పాటు, నడక మార్గములో తగు టెంట్లు వేయడం తో పాటు ప్రతి 100 మీటర్లకు మంచి నీటి వసతి ఏర్పాటు చేయాలన్నారు. నిరంతర విద్యుత్ ఉండేలా సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలని, హై టెన్షన్ తీగల వలన వచ్చే ప్రభలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఘాట్ కు అనువైన బస్సులను వినియోగిం చాలని ఆర్.టి.సి అధికారులకు సూచించారు. ఘాట్ రోడ్డు ద్వారా భక్తులకు అనుమతి లేదని, మెట్ల మార్గం ద్వారా మాత్రమే అనుమతించడం జరుగుతుందన్నారు. చిన్న పిల్లలు తప్పిపోయిన ప్పుడు వారిని గుర్తించేలా చేతికి ట్యాగ్ లు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవరమైన ప్రథమ చికిత్సా కేంద్రాలును ఏర్పాటు చేయాలని, 108 వాహనాలను అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. భారత స్కౌట్ అండ్ గైడ్స్ సేవలను వినియోగించుకోవాలని ఎప్పటి కప్పుడు పడిన చెత్త వేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ దనుంజయ్ గనోరే, దేవాదాయ శాఖ అదనపు కమిషనర్ చంద్ర కుమార్, రెవెన్యూ డివిజినల్ అధికారి మాధవీలత, జిల్లా అటవీ అధికారి కృష్ణ ప్రియ, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పల్నాడు జిల్లా కలెక్టర్